www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం 14 ఏప్రిల్ 2025

సంపుటి :06 సంచిక : 313 , పేజీలు : 12 వెల:రూ.5/-

తెలుగు దినపత్రిక







## ఇంజనీరింగ్ 'బీ' (మేనేజ్మెంట్ ) కేటగిరి సీట్లను ముందస్తుగా గా బుక్ చేసుకుంటున్న కన్సల్టెన్సీలు మరియు బుకీలు

### ఉన్నత విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని బీసీ నేత లింగంగౌడ్ ఆరోపణ



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:** ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలు ప్రారంభం కాకముందే కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలు డబ్బులకు కక్కుర్తి పడి ప్రధాన బ్రాంచీలను కన్సల్టెన్సీలకు మరియు బ్రోకర్ లకు ముందుగానే అమ్ముకుంటున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్సల్టెన్సీలు లక్షల రూపాయలు పెట్టి ప్రధాన బ్రాంచీల సీట్లను ముందుగానే బుక్ చేసుకొని ఆ తర్వాత చివరి వరకు సీట్ల కొరత సృష్టించి వీరు బుక్ చేసుకున్న దాని కంటే రెట్టింపు ధరలకు ఆ ఆ సీట్లను అమ్ముకుంటున్నారని అన్నారు. పేదోళ్ల రక్తాన్ని జలగల్లా తాగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదాహరణకు ఒక అరటిపండ్ల వ్యాపారి హోల్ సేల్ గా డజన్ అరటిపండ్లను 40 రూపాయలకు తెచ్చి రిటైల్ గా 60 రూపాయలకు అమ్ముకున్నట్టు, ఈ యొక్క కన్సల్టెన్సీలు లేదా బుకీలు కూడా బి 'కేటగిరి సీట్లను ముందస్తుగా బుక్ చేసుకుని ఉదాహరణకు సిఎస్సి సీట్ ను ఇప్పుడు 5 లక్షలకు బుక్ చేసుకుని అప్పటి పరిస్థితులు బట్టి 8 నుంచి 10 లక్షలకు అమ్ముకుంటున్నారని దీనివల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వీటి పై విచారణ జరిపి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

## శ్రీవిజయ గణపతి ఆలయంలో ఘనంగా గురువందన గోపూజ కార్యక్రమం

● నేడు నూతన ధ్వజ స్థంభపునః ప్రతిష్టాపన మహోత్సవం...





**వెలుతురు,హైదరాబాద్ 13ఏప్రిల్:**
శ్రీవిజయ గణపతి దేవాలయ కమిటీ టిఆర్టి కాలనీ ఆధ్వర్యంలో నూతన ధ్వజ స్థంభపునః ప్రతిష్టాపన మహోత్సవ కార్య క్రమంలో భాగంగా గురువందన గోపూజ కార్యక్రమం కనుల పండువగా నిర్వహిం చారు. ఆదివారం ఉదయం 8గంటలకు డాక్టర్ శ్రీనివాసరెడ్డి సునీత దంపతులు, కుమార్తె సత్తి కాన్సిక, నల్లమిల్లి పేదరా మకృష్ణారెడ్డి, భవాని దంపతులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, సభ్యులు నాగరాజు రమేష్ తదితరులు పాల్గొని గురువందనం గోపూజ, అష్టోత్తర శతక లశస్నపన మంటపరాధన, ప్రధానదేవతా హెూమాలు, జలాధి వాసం, పుష్పాధివా సం, ధాన్యాధి వాసం, ఫలాధివాసం, శయ్యాధి వాసం, ఆదివాసాంగ హెూమా లు, ప్రదోష పూజ, తీర్థప్రసాద, ఆశీర్వ చనము చేశారు. ఈ సందర్భంగా భక్తులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను కనుల పండుగ వీక్షిం చారు. 14వ తేదీ నేడు సోమవారం ఉద యం 9గంటలకు ధ్వజస్తంభం ప్రతిష్టా పన మహెూత్సవం కార్యక్రమం, అనంత రం విజయగణపతి కల్యాణం జరుగు తుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ తెలిపారు. భక్తులు పెద్దసం ఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## మృతురాలి కుటుంబానికి 5వేల ఆరిక సహాయం..

**వెలుతురు, చారకొండ 13ఏప్రిల్ :**
మండలంలోని జేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నెమలిగుట్ట తండాకు చెందిన రాత్లావత్ గోగ్లీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. ఈ విషయాన్ని తండాకు చెందిన మున్నా రాథోడ్ ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తక్షణమే స్పందించి తమ ట్రస్టు ద్వారా అంత్యక్రియల నిమిత్తం మృతురాలి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ తాండకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్నా రాథోడ్, కేలవత్ శ్రీను, కొర్రవత్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# భారత జాతి వైతాళికుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



కులనిర్మూలనే ధ్యేయంగా తన యావజ్జీవితాన్ని అంకితం చేసిన డా.. భీమ్ రావ్ రామ్జీ అంబేద్కర్ 134వ జయంతి సం: దర్భంగా నేడు దేశవ్యాప్తితంగా ఆయన్ను స్మరించుకుంటున్నాం. సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సమాజం దిశగా భార తదేశాన్ని నిర్మించాలనుకొన్న అతికొద్దిమంది జాతీయ నాయ కుల్లో ఆయనొకరు. స్వాతంత్ర్యం సంపన్నులకు, అగ్రకులాల ఆధిపత్యానికి కాకుండా సర్వమానవాళికీ రావాలని, సుమారు నూటికి 25 మందిగా ఉన్న దళితులు, ఆదివాసీలు, సగభాగంగా ఉన్న మహిళలకు స్వేచ్ఛలేని సమాజంలో స్వాతంత్ర్యానికీ అర్థం ఉండదని ఆయన తెగేసి చెప్పారు. సామాజిక అసమానతలతో కూడిన మతమే హిందూయిజమని, దాన్నుండి బయటకొస్తేనే దళితులకువిముక్తి అని ఆయన చాటి చెప్పారు. నా పుట్టుక నా చేతుల్లో లేదు. నేను హిందువుగా పుట్టినా హిందువుగా మాత్రం చావనని భీషణ ప్రతిజ్ఞ చేసి తన జీవిత చరమాంకంలో హిందూమతానికి నీళ్లొదిలి బౌద్ధాన్ని స్వీకరించారు. కుల వ్యవస్థ పుట్టు పూర్వోత్తరాలను అధ్యయనం చేసిన ఆయన దానికి వ్యతిరేకంగా పలు గ్రంథాలు, వ్యాసాలు రాశారు. ఎన్నో ఉపన్యాసాలు చేశారు. వారు కేవలం తమ జీవితాలను కాకుండా, కోట్లాది ప్రజల జీవన విధానాలను మార్చారు. అలాంటి మహోన్నతులలో ఒకరు డాక్టర్ భీమ్రావ్ రామ్జీ అంబేద్కర్ గారు. ఆయన్ను 'జాతి వైతాళికుడు' అని ఎందుకు పిలుస్తారో ఆయన జీవితాన్ని అధ్యయనం చేస్తే స్పష్టమవుతుంది. కులవ్యవస్థపై పోరాటం, సమానత్వానికి పాటుపడటం, భారత రాజ్యాంగ రచయితగా తన విలక్షణ ముద్ర వేసిన డాక్టర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది.

**పుట్టుక, బాల్యం:**
డాక్టర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మాధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని మౌ (మహూ) అనే చిన్న పట్టణంలో జన్మించారు. ఆయన తండ్రి రామజీ సకపాల్ సైన్యంలో సుబేదార్గా పనిచేశారు. ఆయన మాతృమూర్తి భీమాబాయ్. అంబేద్కర్ మహార కులానికి చెందినవాడు. అప్పట్లో మహారులు అణగారిన కులంగా పరిగణించబడ్డారు. చిన్నతనంలోనే అంబేద్కర్ ఎన్నో కులపాక్షికతలను ఎదుర్కొన్నారు. స్కూల్లో చీపురు తెచ్చుకుని కూర్చోవడం, తాగేందుకు నీరు పోయించడానికి ఇతరులు ఉండటం వంటి అవమానాలను ఎదుర్కొన్న అంబేద్కర్, చదువుతోనే సమాజాన్ని మార్చాలనే సంకల్పంతో ముందుకు సాగారు.

**విద్యా జీవితంలో అద్భుత ప్రతిభ:**
అంబేద్కర్ విద్యాపట్ల అమితమైన అభిరుచి కలిగి ఉండేవారు. ముంబైలోని ఎల్ఫిన్స్టన్ కాలేజీలోని విద్యను పూర్తి చేసిన తర్వాత, మద్దతుదారుల సహకారంతో అమెరికా వెళ్లి కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎకానామిక్స్ లో M.A., Ph.D. పట్టాలు పొందారు. అనంతరం లండన్ స్కూల్ ఆఫ్ ఎకానామిక్స్ లోనూ చదువుకున్నారు. ఇంగ్లాండ్లో 'బారిస్టర్' పట్టా కూడా పొందారు. ఆయన్ను పాండిత్య సామ్రాజ్యంలో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లింది ఆయన విద్యాసక్తి, తపన.

**కులవ్యవస్థపై పోరాటం:**
అంబేద్కర్ జీవితమంతా కుల వివక్షను ఎదుర్కొంటూనే గడిచింది. అందువల్ల, కులవ్యవస్థను నిర్మూలించడం ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. మహారాష్ట్రలోని మహాద్ వద్దని "చవ్దార్ ట్యాంక్" ఉద్యమం ఆయన నేతృత్వంలో జరిగింది. దళితులు తాగేందుకు నిరాకరించిన నీటిని అందరికీ అందించాలన్న దీక్ష ఈ ఉద్యమం ద్వారా సాగింది. 1930లో కలారాం దేవాలయ ప్రవేశ ఉద్యమం ద్వారా దళితుల హక్కుల కోసం పోరాడారు. బ్రిటిష్ గవర్నమెంట్కు 'రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు'లో పాల్గొని అణగారిన వర్గాల హక్కుల కోసం గళమెత్తారు.

**పుణె ఒప్పందం:**
1932లో మహాత్మా గాంధీ మరియు అంబేద్కర్ మధ్య జరిగిన చారిత్రకమైన 'పుణె ఒప్పందం' ద్వారా దళితులకు రిజర్వేషన్ల రూపంలో రాజకీయ ప్రాతినిధ్యం లభించింది. ఇది భారత రాజకీయం మరియు దళితుల హక్కుల చరిత్రలో మైలురాయిగా నిలిచింది.

**రాజ్యాంగ రచయితగా అంబేద్కర్:**
భారత స్వాతంత్ర్యం తరువాత రాజ్యాంగ తయారీకి ఏర్పాటు చేసిన రాయితీ మండలిలో అంబేద్కర్ను ఛైర్మన్గా నియమించారుసుమారు. 2సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజులు పాటు రోజురోజుకూ కృషిచేసి భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించారు. సమానత్వం, స్వేచ్ఛ, మానవహక్కులు, వివేకబద్ధత వంటి విలువలను రాజ్యాంగంలో నిక్షిప్తం చేశారు. కుల, మత, లింగ, జాతి విభేదాలను తొలగించేందుకు ఆయన రాజ్యాంగాన్ని ఆయుధంగా ఉపయోగించారు.

**మహిళల హక్కుల పరిరక్షణ:**
డాక్టర్ అంబేద్కర్ మహిళల హక్కుల పరిరక్షణ కోసం విశేష కృషి చేశారు. మహిళలకు సంపత్తి హక్కు, వివాహ స్వేచ్ఛ, విద్యా స్వేచ్ఛ లాంటి అంశాల్లో ప్రగతిశీలమైన నిబంధనలను రూపొందించారు. హిందూ కోడ్ బిల్ను ప్రవేశపెట్టి మహిళలను పురుషులతో సమానంగా చూడాలన్న భావనను చాటారు. అయితే ఈ బిల్లుకు ప్రతిఘటన రావడంతో ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు.

**బౌద్ధమతంలోకి మార్పు:**
1956 అక్టోబర్ 14న, నాగ్పూర్లో ఆయన తన అనుయాయులతో కలిసి బౌద్ధమతంలో ప్రవేశించారు. హింసాత్మక కులవ్యవస్థను తిరస్కరించి, సమానత్వాన్ని ప్రతిపాదించే బౌద్ధ ధర్మాన్ని అంగీకరించారు. "నా జీవితం నా సందేశం" అన్న మహాత్ముడి మాటల్ని అంబేద్కర్ తన మార్గంలో ప్రదర్శించారు.

**రచనలు మరియు రచయితగా అంబేద్కర్:**
డాక్టర్ అంబేద్కర్ అనేక గ్రంథాలను రచించారు. వాటిలో ముఖ్యమైనవి:
Annihilation of Caste - కులవ్యవస్థపై ఘాటైన విమర్శ.
The Buddha and His Dhamma - బౌద్ధ ధర్మం పై అంబేద్కర్ దృష్టికోణం.
Who Were the Shudras? - శూద్రుల చరిత్రను వివరిస్తూ రాసిన విశ్లేషణాత్మక గ్రంథం.
The Problem of the Rupee: Its Origin and Its Solution -% ఆర్థిక విధానాలపై లోతైన విశ్లేషణ.

**జాతీయ నేతగా ఆదరణ:**
అంబేద్కర్ దళితుల మేలు కోసమే కాక, భారతదేశ సమాజాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న దృక్కోణం కలిగి ఉన్న నాయకుడు. ఆయన ఆలోచనలు సామాజిక న్యాయానికి దిశానిర్దేశంగా నిలుస్తున్నాయి. 1990లో భారత ప్రభుత్వం ఆయనకు మృతోపరాంత భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ప్రతి ఏప్రిల్ 14న ఆయన జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నాము. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జీవితాన్ని ఒక అధ్యయనంగా తీసుకుంటే, అది కేవలం ఓ వ్యక్తి కథ కాదు %–% అది న్యాయం కోసం పోరాడిన, సమాజాన్ని మేల్కొలిపిన ఉద్యమకారుని విప్లవ గాధ. ఆయన చూపిన మార్గం ఇప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తోంది. సమానత్వం, సోదరత్వం, స్వేచ్ఛ అనే త్రిమూర్తులను ఆయనే భారతదేశ ప్రజల హృదయాల్లో నాటిన మహానుభావుడు. అలాంటి అంబేద్కర్ మన జాతికి వైతాళికుడే కాక, సమాజ వికాసానికి మార్గదర్శకుడుగా ఉంటారు.




మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షుడు
95508 44433

## సామాజిక ప్రజా సేవ,సమస్యల పరిష్కారానికి కృషి కి యాదయ్య గౌడ్ కు అవార్డు

### అవార్డు ను అందజేసిన రాజ్యాధికార సాధికార బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో అవార్డు ప్రదానం

### సర్పంచుల సమస్యలపై రాజీలేని పోరాటం చేసుతున్న యాదయ్యా గౌడ్ కు వరించిన అవార్డు

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 13:
హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు యాదవ రాజ్యాధికార సాధికార బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బిందెశ్వర్ ప్రసాద్ మండల్ వర్ధంతి సందర్భంగా సామాజిక సేవ ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే వారికి ఇచ్చే అవార్డు ను రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్యా గౌడ్ కు ప్రదానం చేశారు, ఈ అవార్డు ను ఏర్పాటు చేసిన యాదవ రాజ్యాధికార సాధికార బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సుర్వీ యాదయ్య గౌడ్ సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల విషయము లో ప్రభుత్వంతో రాజీలేని పోరాటం నిర్వహిస్తున్నందుకు ఈ అవార్డు ను యాదయ్య గౌడ్ కు అందజేసినట్లుగా తెలిపారు, అయితే బీపీ మండల్ మనుమడు బీహార్ రాష్ట్రానికి సంబంధించిన సూరత్ మండల్ ఆంధ్రప్రదేశ్ బీసీ వై పార్టీ వ్యవస్థాపకుడు బోడ రామచంద్రయ్య యాదవ్ ,ఎంపీ ఆర్ కిష్టయ్య ,యాదవ రాజ్యాధికార వ్యవస్థాపక అధ్యక్షుడు బడుగుల నాగార్జున యాదవ్ చేతుల మీదుగా అవార్డు ను యాదయ్య గౌడ్ అందజేయడం జరిగింది,



## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి

### డాక్టర్ కే లక్ష్మణ్ బిజెపి జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు



**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 13:**
ఆదివారం రోజున భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ గారి 134 వ జయంతిని పురస్కరించుకొని రంగారెడ్డి రూరల్ జిల్లా పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ లో అంబెద్కర్ గారి విగ్రహాన్ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ విచ్చేసి ర్యాలీ నిర్వహించి తదుపరి నార్సింగి కూడలి లో ఉన్న బాబాసాహెబ్ విగ్రహాన్ని శుభ్రపరచిన అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ను ఓడించి అనుక్షణం అవమాన పర్చిన చరిత్ర కాంగ్రెస్ ది అని వారు పేర్కొన్నారు అదే నరేంద్ర మోదీ ప్రభుత్వం పంచ తీర్థ పేరు తో అంబేద్కర్ కు సంబదించినవన్ని అభివృద్ధి చేసిన చరిత్ర బిజెపి ప్రభుత్వం చేసిందని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, రాష్ట్ర నాయకులు అందెల శ్రీ రాములు, తోకాల శ్రీనివాస రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పిట్టా ఉపేందర్ రెడ్డి, శ్రీధర్, అర్జున్ రెడ్డి, మల్లారెడ్డి, రాష్ట్ర ఎస్సిమోర్చా కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, కృష్ణ గౌడ్, ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్, డివిజన్ అధ్యక్షుడు నగేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
సోమవారం 14 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 313 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## రైతులందరికీ భూ భారతి శ్రీరామ రక్ష

- భూ భారతి పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం



5 లో..

## భూభారతి చట్టం, పోర్టల్ 14న జాతికి అంకితం



- రాష్ట్రంలో 3 పైలట్ మండలాల ఎంపిక
- జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు
- శాసనసభ ఎన్నికలకు భూభారతి రిఫరెండం
- వచ్చేనెల మొదటివారం గ్రామపరిపాలనాధికారులు
- ధరణి పేరిట కొల్లగొట్టిన భూములపై ఫోరెన్సిక్ ఆడిట్
- రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి
- పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:** రాష్ట్రంలో అందరి భూములకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని, భూభారతి పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సోమవారం ఈ భూభారతి చట్టాన్ని, పోర్టల్‌ను ప్రజలకు అంకితం చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో రైతుల భూముల పరిరక్షణ బాధ్యత ఈ ప్రభుత్వానిదే. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అధికారంలో వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని మేమిచ్చిన హామీని విశ్వసించి ప్రజలు మాకు అధికారం కట్టబెట్టారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ధరణిని బంగాళాఖాతంలో వేసి అందరికీ ఆమోదయోగ్యమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం ఇందులో రెవెన్యూశాఖ మంత్రిగా తనకు భాగస్వామ్యం అయ్యే అవకాశం వచ్చినందుకు తన జన్మ ధన్యమైందన్నారు.

రాష్ట్రంలో తొలుత మూడు జిల్లాలలోని మూడు మండలాలలో ప్రయోగాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేయబోతున్నాం. ఈ మూడు మండలాలలో వచ్చిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని జూన్

5 లో..

## మోదీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ముందా?



- ఇన్నాళ్లు మంచి బియ్యం ఇయ్యకుండా ప్రజలను మోసం చేసింది మీరు కాదా?
- కిలోకు రూ.37లు ఇస్తున్న మోదీ గొప్పా? రూ.10 మాత్రమే ఇస్తున్న రేవంత్ రెడ్డి గొప్పా?
- దేశమంతా మోదీ కోట్లాది ఇండ్లు నిర్మిస్తే తెలంగాణలో పేదలకు గూడు లేకుండా చేస్తారా?
- ఆరోగ్యశ్రీ బకాయిలివ్వకుండా, ఆయుష్మాన్ భారత్ ను అమలు చేయకుండా పేదలకు వైద్యాన్ని దూరం చేస్తారా?
- గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పైసలన్నీ కేంద్రానివే...
- మోదీ పాలనను మరవొద్దు...బీజేపీ విడవొద్దు
- కరీంనగర్ 'గావ్ చలో' కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్...
- కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ లో కేంద్ర లబ్దిదారులతో భేటీ
- ఊరంతా తిరుగుతూ కేంద్ర పథకాలను వివరించిన బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 13:** రేషన్ షాపుల ద్వారా పేదలకు బియ్యం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "నేను అడుగుతున్నా... మీరు పేదలకు ఇచ్చే బియ్యం విషయంలో కిలోకు రూ.10లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. కానీ మోదీ ప్రభుత్వం కిలోకు రూ.37లు ఖర్చు చేస్తోంది. ఇందులో ఎవరు గొప్ప?"అని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ ఇస్తున్న పైసలతో ఇంతకాలం మంచి బియ్యం ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సన్న బియ్యం ఇస్తూ... మొత్తం ఖర్చంతా మాదేనని కాంగ్రెస్ చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. "మీరు చెబుతున్నదే నిజమైతే రేషన్ బియ్యం కోసం కేంద్రం ఇస్తున్న పైసలు మాకు అక్కర్లేదు. మేమే కిలోకు రూ.50లు ఖర్చు పెట్టి పేదలకు సన్నబియ్యం అందిస్తామని కేంద్రానికి లేఖ రాసే దమ్ముందా?"అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. "మేం అడుగుతున్నదేంది? రేషన్ షాపులవద్ద ప్రధాని ఫోటో పెట్టాలని కోరుతున్నాం. పేదలకు అందిస్తున్న బియ్యంలో కేంద్రం వాటా ఉందని చెప్పమంటున్నాం. ఇదేమైనా తప్పా?"అని ప్రశ్నించారు. బీజేపీ చేపట్టిన 'గావ్ చలో' కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజున ఉదయం కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లినగర్ లో పర్యటించారు. ఊరంతా తిరిగి కేంద్ర సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులతో

5 లో..

## హెచ్ సీ యు భూముల పై ప్రభుత్వం దాగుడు మూతలు

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 13:** రాష్ట్ర ప్రభుత్వం హెచ్ సీ యు భూములను తనఖా పెట్టలేదు, ఐసీఐసీఐ నుంచి రూ.10వేల కోట్లు రుణం తీసుకోలేదంటూ మంత్రి శ్రీధర్ బాబు టెక్నికల్ మాట్లాడుతూ ప్రజలను

5 లో..

## వనజీవి పద్మ శ్రీ రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన మంత్రి



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 13:** వనజీవి పద్మశ్రీ రామయ్య మృతి పట్ల రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు,ఆదివారం నాడు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి

5 లో..

## నేడు ఎస్సీ వర్గీకరణ బిల్లు జీ ఓ విడుదల

- ఉస్మానియా యూనివర్సిటీలో ప్రముఖుల జయంతి వేడుకలల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)





**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 13:** ఉస్మానియా యూనివర్సిటీలో బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రముఖుల జయంతి వేడుకలు ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు, ఈ మంత్రి మాట్లాడుతూ సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పెట్టిన పలు విభాగాల్లో విజేతలకు బహుమతులు ప్రధానంను మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓయూ వీసీ కుమార్ మొలుగరం ,సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దేవసేన , ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి , ఓఎస్డి ప్రొఫెసర్ జితేందర్ నాయక్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ లావణ్య తదితరులు హాజర య్యారు, ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆచార్య దేవోభవన్ అని

5 లో..



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం నేమిళ్ల గ్రామంనికి చెందిన పాల సిద్ధులు దురదృష్టవైశాతు తాడిచెట్టు పై నుంచీ కిందపడి చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి GREAT&KGF వాళ్ల సహకారంతో ఆర్థికంగా లక్ష రూపాయలు అందజేయడం జరిగింది, అలాగే భవిష్యత్తులో వారి 3 గురు చిన్న పిల్లలకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో GREAT అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పుల్లెంల రవీందర్ కుమార్ గౌడ్ గారు, మరియు ఖమ్మం జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ గణేష్ గౌడ్ గారు, మరియు రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఏ చంద్రయ్య గౌడ్ గారు,మరియు ఆలేరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దీపిక గౌడ్ గారు, మలక్పేట్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నరేందర్ గౌడ్ గారు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు విష్ణు గౌడ్ గారు,సైదులు గౌడ్ గారు, బోయపల్లి నాగరాజు గౌడ్ గార్లు పాల్గొన్నారు

## బాబాసాహెబ్ అంబేద్కర్ గారి యొక్క విగ్రహాన్ని శుద్ధి చేసుకునే కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:** బాబాసాహెబ్ అంబేద్కర్ గారి యొక్క విగ్రహాన్ని శుద్ధి చేసుకునే కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు నగేష్, స్థానిక శాసనసభ్యులు పాయల్ శంకర్, జిల్లా పార్టీ అధ్యక్షులు బ్రహ్మానందం అదిలాబాద్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులకి మిత్రులకి మీ అందరికీ నా యొక్క నమస్కారాలు తెలియజేస్తున్నాము ఆదివారం రోజున నుంచి 25 తారీకు వరకు ఈ వారం రోజులు అనేకమైన కార్యక్రమాలు తీసుకోవడంలో భాగంగా ఆదివారం రోజున శుద్ధి కార్యక్రమం సోమవారం జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా


5 లో..

# సంపాదకీయం..

## దార్శనిక ఆర్థికవేత్త అంబేడ్కర్

డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, దార్శనిక ఆర్థికవేత్త కూడా. మన కేంద్ర బ్యాంకు అంటే ఆర్బీఐ (భారత రిజర్వ్ బ్యాంక్) వ్యవస్థాపనకు ఆయన అర్థశాస్త్ర విద్వత్తు విశేషంగా దోహదం చేసింది. భారతదేశానికి ఒక కేంద్ర బ్యాంక్ (ఇదే తదనంతర కాలంలో ఆర్బీఐగా మారింది) నేర్పాటు చేయాలని **1926**లో బ్రిటిష్ వైస్రాయి లార్డ్ రీడింగ్‌కు సిఫారసు చేసిన రాయల్ కమిషన్ ఆన్ ఇండియన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్ (హిల్టన్ యంగ్ కమిషన్‌గా సుప్రసిద్ధమైనది) మన దేశంలో పర్యటించినప్పుడు ఆ కమిషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ పరిశోధనా గ్రంథం 'ది ప్రాబ్లెమ్ ఆఫ్ రూపీ'ని ప్రమాణంగా తీసుకోవడం గమనార్హం. భారతదేశానికి ఒక కేంద్ర బ్యాంకు ఏర్పాటు ఆవశ్యకతను వారు ఆ పుస్తకం ఆధారంగా నొక్కి చెప్పారు. అంబేడ్కర్ మేథో కృషిలో అంతర్భాగంగా ఉన్న సుస్థిరాభివృద్ధి సూత్రాలు ఆయన ఆర్థిక దార్శనికతకు మరొక విశిష్ట తార్కాణం. ఆయన రచనలు, ఉపన్యాసాలు, ఉద్యమాలకు సైతం ఆ దార్శనికత ఒక స్ఫూర్తిగా ఉన్నది. ప్రత్యేకించి ఆయన అర్థశాస్త్ర పరిశోధనలను వర్తమాన భారతదేశం అధ్యయనం చేయవలసిన అవసరమున్నది. నేటి వికసిత్ భారత్ లక్ష్యాలకు ఆయన ఆలోచనలు సమతూకంగా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ విద్యతో చైతన్యాన్ని, సాధికారతను సాధిస్తారని ఆయన నినదించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికై సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధిపై దృష్టి సారించి ఆయన పరిశోధనలు చేశారు. వెనుకబడిన వర్గాల వారి హక్కుల పరిరక్షణకు ప్రపంచ వేదికల మీద ఉపన్యసించారు. ఎదురైన ప్రతి ప్రశ్నకు దీటుగా సమాధానం చెప్పారు. వీటిని గ్రంథస్థం చేశారు. అలా వెలుగు చూసిన గ్రంథమే 'అన్హిలేషన్ ఆఫ్ క్యాస్ట్' (కుల నిర్మూలన). కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి కామర్స్, పొలిటికల్ ఎకానమీలలో ఆయన డాక్టరేట్ డిగ్రీలు పొందారు. దక్షిణాసియా నుంచి ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ డిగ్రీ పొందిన మొదటి వ్యక్తి కూడా ఆయనే. అంతేకాదు ఆయన బహుభాషా కోవిదుడు. ఇంగ్లీషు, పాళీ, సంస్కృతం, హిందీ, మరాఠీ, బెంగాలీ, కొంకిణి భాషల మీద సాధికారత ఉన్న విద్వజ్జుడు. భారతీయ ప్రాచీన సాహిత్యాన్ని ప్రగాఢంగా అధ్యయనం చేశారు. కనుకనే బ్రిటీష్ పాలకుల ముందు భారతీయ సమాజాన్ని సంపూర్ణంగా ఆవిష్కరించగలిగారు. రిజర్వ్ బ్యాంక్ వ్యవస్థాపనకు స్ఫూర్తినిచ్చిన తన పరిశోధనా గ్రంథాలు 'ది ప్రోబ్లమ్ ఆఫ్ రూపీ', 'నేషనల్ డివిడెండ్ ఆఫ్ ఇండియా'లో భూ సంస్కరణలు, బంగారం విలువను నిర్ధారించే ప్రమాణాలు, ద్రవ్య విధానాలు మొదలైన అంశాలను అంబేడ్కర్ విపులంగా చర్చించారు. పౌరుల ప్రాథమిక హక్కుల రక్షణ విషయమై రాజ్యాంగపరిషత్తు సమావేశాల్లో ఆయన సమగ్రంగా చర్చించారు. ముసాయిదా కమిటీ అధ్యక్షునిగా బ్రిటీష్ పాలకులను, నాటి జాతీయ కాంగ్రెస్, ఇతర సభ్యులను ఒప్పించి ప్రాథమిక హక్కులకు హామీపడుతున్న అధికరణలు, నిబంధనలను పొందుపరచగలిగారు. అసమానతలను రూపుమాపడానికి ఉపాధి, విద్యా రంగాల్లో, ఎస్సీ, ఎస్టీ కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన పట్టుబట్టి సాధించారు. ఈ స్ఫూర్తితోనే బీసీలకు, మహిళలకు, మైనారిటీలకు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. రాజ్యాంగంలో **15** అధికరణ మతం, జాతి, కులం, లింగం, జన్మస్థలం ఆధారంగా వివక్షను నిషేధిస్తుంది. **1951** తొలి రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చి మహిళలు, వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాల, తెగల అభివృద్ధి కోసం ప్రత్యేక నిబంధనలు తీసుకురావడానికి రాష్ట్రానికి అధికారం ఇచ్చారు. ఇవన్నీ చూస్తుంటే అంబేడ్కర్ ఈ దేశ ప్రజలకు మంచి భవిష్యత్తును నిర్మించేందుకు ఎంత దూరదృష్టితో ఆలోచించారో స్పష్టమవుతుంది. డాక్టర్ అంబేడ్కర్ భారతీయ ఆర్థికశాస్త్రాన్ని కొత్త సామాజిక, రాజకీయ దృక్పథంతో సమున్నతం చేశారు. సమ్మిళిత ఆర్థికాభివృద్ధి సాధనలో రాజ్యం పాత్రను, రాజ్యాంగ పద్ధతుల ప్రాధాన్యాన్ని సమగ్రంగా వివరించారు. నియంతృత్వ పాలనను, హింసాత్మక పద్ధతులను గట్టిగా వ్యతిరేకించారు. ప్రత్యేకించి నిమ్నకులాలవారు ప్రజాస్వామ్య పంథా అనుసరించాలని అంబేడ్కర్ నొక్కి చెప్పారు. మహారాష్ట్రలో వామపక్ష తీవ్రవాద భావజాలంతో **1972**లో వచ్చిన దళిత్ పాంథర్స్ ఉద్యమం నిలబడలేదు. మానవతావాదం, వ్యక్తి స్వేచ్ఛలకు ఎక్కడా భంగం వాటిల్లకూడదని ఆయన హెచ్చరించారు. **1947**లో 'స్టేట్స్ అండ్ మైనారిటీస్' పేరు మీదుగా బ్రిటిష్ ప్రభుత్వానికి సమర్పించిన మెమోరాండంలో భారతదేశ ఆర్థిక అభివృద్ధికి ప్రయోజనాత్మక వ్యూహ రచన చేశారు. ప్రైవేట్ సంస్థలకు మార్గాలను మూసివేయకూడదని గట్టిగా చెప్పారు. దీనికి తగిన విధంగా ప్రజల ఆర్థిక జీవితాన్ని అలవర్చుకోవాలన్నారు. సంపద సమాన పంపిణీ బాధ్యతను రాజ్యం చేపట్టాలన్నారు. వర్గరహిత సమాజాన్ని ఆశించారు. రాజ్యరహిత సమాజాన్ని నిరసించారు. ఈ విషయంలో ఆయన ప్రపంచ మేధావుల మెప్పుపొందారు. వ్యవసాయరంగ సమస్యల పరిష్కారానికి శాస్త్రీయమైన సూచనలు చేశారు. రైతు సహకార సంఘాలను ఏర్పాటు చేసి భూ కమతాలను ఏకీకృతం చేయాలన్నారు. దీంతో వ్యయాన్ని తగ్గించి, ఉత్పత్తి పెంచవచ్చని అన్నారు. వ్యవసాయ రంగంలోని మిగులు శ్రామికులను పారిశ్రామిక రంగంలో ఉపయోగించుకోవాలని ఆయన పదేపదే చెప్పారు. పారిశ్రామికీకరణ పురోగతి వ్యవసాయ రంగంపై భారాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఈ రెండు రంగాల వృద్ధి ఆధారంగా మూడో రంగం అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలు అంబేడ్కర్ నిర్దేశించిన దారిలోనే పయనిస్తున్నాయి.

# "రైతు భరోసా డబ్బులను ఎప్పుడిస్తారో చెప్పండి"!




రైతు బంధు,రైతు భరోసా అంటేనే పంటలు పండడానికి పెట్టుబడి సాయంగా డబ్బులను అందజేయడం.సామాన్యంగా రైతులు వానకాలం, యాసంగీ(ఖరీఫ్,రబీ)కాలంలో భూమిని సాగుచేసి పంటలను విత్తుతారు.వరి అయితే వడ్లను మండెపోసి మొలకెత్తిన పిదప భూమిని నీళ్లతో పెరుగు మాదిరిగా దున్నిన నారు మడిలో అలుకుడు చేస్తారు.లేదా పొడిదుక్కిలో వడ్లను అలికి నారు పెంచుతారు.పంట సాగు విధానం ఏదైనా పెట్టుబడి రూపకంగా రైతులకు డబ్బులు కావాలి.గతంలో సాంప్రదాయ వ్యవసాయ విధానంలో సాగిన స్వయం సమృద్ధి వలన రైతులకు పెట్టుబడి సహాయం పెద్దగా అవసరం లేకుండే.కాని ఇప్పుడు ఉత్పత్తి, ఉత్పాదకతల ఆధునిక వ్యవసాయ విధానంలో ఖర్చులు బాగ పెరిగి పెట్టుబడుల సహాయంకై డబ్బులు తప్పనిసరి అయినవి. దున్నడానికి, పశువుల,గొర్రె మేకల,కోళ్ల ఎరువులకు, విత్తనాలకు, విత్తడానికి,నాట్లు వేయడానికి,కలుపులు తీయడానికి గడ్డి మందులు,పురుగు మందులు,పెర్టిలైజర్ లకు, పంటలు కోసి శుద్ధి చేయడానికి,మార్కెట్ కు తరలించడానికి అన్నింటికీ రైతులు డబ్బులు చెల్లించిన పిదపనే పంటలను అమ్ముకుని సొమ్ము చేసుకోవాలి.వ్యవసాయంలో గిట్టుబాటు లేక గట్టుకు కట్టెలు మోసిన చందంగా మా బతుకులు తెల్లారుతున్నాయని రైతులు ఆవేదనతో గడుపుతున్నారు.రైతుల పంటలకు గిట్టుబాటు ధరను నిర్ణయించడానికి భారత ప్రభుత్వం ఎంఎస్ స్వామి నాథన్(మంకొంబు సాంబశివన్ స్వామినాథన్)చైర్మన్ గా జాతీయ రైతుల కమీషన్ ను నియమించారు.2004 డిసెంబర్ నుండి 2006 మధ్య కాలంలో రైతుల ఆర్థిక పరిస్థితులపై అధ్యయనం చేసి నివేదికను సమర్పించారు. అట్టి నివేదికలో రైతులు పంటలు పండించడానికి పెట్టిన పెట్టుబడి డబ్బుల కంటే,వెచ్చించిన ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం కంటే ఎక్కువగా రైతుల పంటలకు అమ్మకం ధర ఉండాలని సూచించారు. అప్పుడే రైతుల పంటలకు గిట్టుబాటు ఉంటుందని నొక్కి చెప్పారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన 2014 జూన్ 2 పిదప అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా "రైతు బంధు"పథకాన్ని ప్రవేశపెట్టారు.2018 మే 10న అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలోని శాలపల్లి ఇందిరానగర్ వద్ద ప్రారంభించారు.మొదటగా ఎకరానికి రబీ,ఖరీఫ్ సీజన్ లకు కలిపి రూ.8,000 చెల్లించారు. తరువాత కాలంలో ఎకరానికి రూ.10,000 చెల్లించారు.ఈ రైతు బంధు పథకానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు వచ్చినవి.ప్రపంచ దేశాలలో రైతుల సంక్షేమం కోసం "" ఐక్యరాజ్య సమితి"" చేపట్టిన 20 వినూత్న పథకాలలో రైతు బంధు పథకానికి కూడా గుర్తింపు వచ్చింది. 2018 నవంబర్ 20 నుండి 23 వరకు రోమ్ నగరంలో జరిగిన ఐక్యరాజ్య సమితి వ్యవసాయ విభాగ ""ఆహార వ్యవసాయ సంస్థ సదస్సులో అప్పటి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి రైతు సంక్షేమ పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ను ఇచ్చారు. మూడవ సారి 2023 నవంబర్ 30న జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో ""రైతు భరోసా ""పేర ఎకరానికి రూ.15,000 లను పెట్టుబడి సాయంగా రైతులకు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చారు.డిసెంబర్ 3 న వెలుబడిన ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2025 జనవరి 26న రైతు భరోసా కింద ఎకరాకు రూ.6,000 లను రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేసే ప్రక్రియను ప్రారంభించారు. గత ప్రభుత్వం మాదిరిగా 50,100 ఎకరాల భూమి ఉన్న అసాములకు,భూస్వాములకు, బండలు,రాళ్లు,గుట్టలు, కాలువలు, గోదాములు ఉన్న భూములకు రైతు భరోసాను ఇవ్వమని ఖరాఖండిగా చెప్పారు.కేవలం వ్యవసాయ యోగ్యమైన పంట భూములకు, ధరణి పోర్టల్ లో,రెకగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్ నమోదైన భూములకు రైతు భరోసా డబ్బులను ఇస్తామని ప్రకటించారు.తొలి విడతగా 32 జిల్లాలలోని 577 గ్రామాలలోని 4,41,911 మంది రైతులకు,9,48,333 ఎకరాల సాగుభూమికి రూ.569 కోట్లు విడుదల చేశారు. మొదటి దశలో మూడు ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతు భరోసా డబ్బులను చెల్లించారు. రెండో దశలో అయిదు ఎకరాలు ఉన్న రైతులకు రైతు భరోసా డబ్బులను జమ చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు ఉగాది పర్వదినం తీపి కబురంటూ మార్చి 31 లోపు రైతు భరోసా డబ్బులను అందరికి జమ చేస్తారనే ప్రచారం వలన రైతులు సంతోషించారు. తీరా బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ కాలేదని తెలిసి ఆందోళన చెందారు. ఇప్పటికే 2023 వానకాలం పంటల పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా డబ్బులు ఎన్నికల కోడ్ పుణ్యమని నిలిపివేశారు. కనీసం యాసంగి పంటల పెట్టుబడి సాయంగా అందించే డబ్బులనైన సకాలంలో జమచేయకుండా అధ్యయనాల పేరిట తాత్సారం చేశారు.అలాగే రైతు భరోసా డబ్బులను విడతల వారిగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిన విషయం రైతులకు తెలియడం లేదు. గతంలో రైతు బంధు డబ్బులు ఖాతాల్లో జమ అయిన వెంటనే సెల్ ఫోన్ కు మెసేజ్ వచ్చేది.ఇప్పుడు బ్యాంక్ కు పోతేగాని తెలియడం లేదు. అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 25,35,000 మంది రైతులకు రుణమాఫీ చేసింది.కాకపోతే రూ.2,00,000 లోపు ఋణం ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ చేయడం వలన మిగతా రైతులు అసంతృప్తికి లోనయ్యారు. ఎందుకంటే? వ్యవసాయ బావిలో పూడిక తీయాలంటే కనీసం రూ.2,00,000 ఖర్చు అవుతుంది. కొత్తగా వ్యవసాయ బావి తవ్వాలంటే కనీసం రూ.8,00,000 ఖర్చు అవుతుంది. అంతా భారీ మొత్తాన్ని వెచ్చించి వ్యవసాయ అభివృద్ధి చేయడానికి రైతు తప్పనిసరిగా లక్షల రూపాయలను అప్పు చేయాలి. అందుగురించి రైతుల రుణమాఫీ విషయంలో రూ.2,00,000 ల పరిమితి వరకు రుణమాఫీ చేస్తే రైతులందరికీ సమన్యాయం చేసినట్లు ఉండేదని వ్యవసాయ పరిశీలకులు కూడా అభిప్రాయ పడుతున్నారు. అలాగే రైతులేమో మా వ్యవసాయ అభివృద్ధి పనులకు మేము రెండు లక్షలకు రూపాయలకు పైగా అప్పులు చేస్తే మమ్ములను శ్రీమంతులుగా పరిగణించి రుణమాఫీ చేయకపోవడం అన్యాయమని వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి తోడ్పడే ఆర్థిక ప్రయోజనాల వర్తింపు విధానంలో షరతులు, పరిమితులు పెట్టడం సరికాదని మనవి చేస్తున్నారు. రైతు భరోసా డబ్బుల చెల్లింపులో కూడా విడతల వారి విధానాన్ని అవలంభించడం వలన లక్షల మంది రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. ఎందుకంటే? 15 రోజులలో రైతు భరోసా డబ్బులు ఎట్లాగు వస్తాయనే నమ్మకంతో నెల రోజుల గడువుతో అధిక వడ్డీరేట్లకు అప్పులు చేస్తున్నారు. తీరా నాలుగు నెలలకు కూడా రైతు భరోసా డబ్బులు రాకపోయేసరికి వడ్డీలు తడిసి మోపెడు అవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.5 నుండి 10 ఎకరాల భూమి ఉన్న రైతులను శ్రీమంతులుగా భావించడం ప్రభుత్వానికి తగదని హితవు చెప్పుచున్నారు. రైతే రాజని, అన్నదాతని పొగుడుతున్న ప్రభుత్వాలు రైతులకు ఆర్థిక తోడ్పాటును అందించడానికి మాత్రం ప్రభుత్వ ఖజానాలో డబ్బులలేమి తనం ,ఆర్థిక వెసులుబాటు గురించి విడతల వారీగా నిధుల విడుదల చేసే ప్రక్రియలు, రుణమాఫీపై, రైతు భరోసాపై పరిమితులను విధించుచున్నారు. అదే పెట్టుబడిదారులకు, కార్పోరేట్ సంస్థలకు ఏకంగా చట్ట సభల ఆమోదంతో రుణమాఫీ చేస్తున్నారు.2014 - 2015 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి తొమ్మిదేండ్ల కాలంలో రూ.14,56,226 కోట్ల రుణమాఫీ చేస్తున్నట్లుగా పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కరద్ 2023 ఆగస్ట్ 7న ప్రకటించారు. పారిశ్రామిక వేత్తలు దేశ పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడినట్లుగానే రైతులు దేశ ప్రజలకు అన్నం పెడుచున్నారు. మనుషులు బతకడానికి ముందు అన్నం కావాలి. మనుషులు బతికుంటేనే అభివృద్ధిని సాధిస్తారు. అందుగురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపి రైతు భరోసా డబ్బులను వెంటనే బ్యాంక్ ఖాతాల్లో జమచేయాలని కోరుకుంటున్నారు.



కృతజ్ఞతలతో,.. మీ భవదీయుడు..
**మేరుగు రాజయ్య**
సెల్ నంబర్ 9441440791.

# జర్నలిస్టుల సంఘాలపై అవగాహన లేని నాయకులుగా మరోసారి నిరుపించుకున్నారు

దశాబ్దాల పాటు ఐజేయూలో పని చేసిన వారిని గుర్తుపట్టని

స్థితిలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు

జిల్లా అధ్యక్షుడిగానైనా సంఘం ఆఫీసులో పరిచయం చేశారా?

ఒకసారి గత కమిటీలో పనిచేసిన వారి వివరాలు తెలుసుకో

సీనియర్ జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే (ఐజేయు)కి రాజీనామా చేసిన రఘుపతి, గణేష్

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 13:** జర్నలిస్టుల సమస్యలు, జర్నలిస్టు సంఘాల గురించి కనీసం అవగాహన లేని వ్యక్తులు టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా చెలమణి అవుతూ జర్నలిస్టు సంఘాల పట్ల అనాలోచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సీనియర్ జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే (ఐజేయు)కి ఇటీవల రాజీనామా చేసిన రఘుపతి, గణేష్ తదితరులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా తామేనని చెప్పుకుంటున్న వ్యక్తులు తమపై చేసిన వాఖ్యలతో జర్నలిస్టు సంఘాలతో వారికున్న సంబంధాలు యేపాటివో స్పష్టమైందన్నారు. జిల్లా అధ్యక్ష స్థాయికి చేరుకున్న వ్యక్తి ఒకసారి గత కమిటీ నాయకుల వివరాలను ఇప్పటికైనా సంఘం కార్యాలయం నుంచి తెప్పించుకొని చూసుకోవాలని గుర్తు చేశారు. పెద్దల మెప్పుతో పదవి పొందిన వారికి సంఘంలోని సభ్యులు, కమిటీలో పనిచేసిన వారు ఎలా తెలుస్తారని విమర్శించారు. వ్యవస్థగా నడవాల్సిన సంఘం ఒకరిద్దరు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందనే ఆవేదనతోనే జర్నలిస్టులంతా ఆ. సంఘానికి దూరమవుతున్నారని, భవిష్యత్తులో ఇంకా చాలామంది దూరమయ్యేది ఉందన్నారు. ఎలాగోలా అధ్యక్ష పదవిలోకి వచ్చి నెలరోజులు పూర్తి చేసుకున్న మీమ్మల్ని ఇప్పటికైనా యూనియన్ ఆఫీసు మెట్లు ఎక్కనించారా..? ఒకసారి చెక్ చేసుకోవాలని హితువు పలికారు, యూనియన్ కార్యాలయంలోకి గనక నిన్ను రానిస్తే... ఒకసారి రంగారెడ్డి జిల్లా పాత కమిటీల నియామకం, జిల్లాలోని మండలాల కమిటీల ఎంపిక తీరు. అందులోని సభ్యుల వివరాలు, ఇటీవల సంఘాన్ని వదిలిన వారు యూనియన్ పిలుపుమేరకు చేసిన పోరాటాల వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. మేమంతా రోడ్లపై ధర్నాలు చేసేటప్పుడు మీరెక్కడున్నారో ఒకసారి గుర్తు తెచ్చుకుంటే అంతా మీకే అర్థమవుతుందని హితువుపలికారు. మీరు చేసిన వ్యాఖ్యలే సంఘంపై అవగాహన లేనిది ఎవ్వరికో జర్నలిస్టు లోకానికి అర్థమవుతుందని గుర్తు చేశారు.

(మొదటి పేజీ తరువాయి..)

## రైతులందరికీ భూ భారతి శ్రీరామ రక్ష

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 13:**

సామాన్య రైతులకు కూడా సులభంగా అర్థమయ్యేలా, అత్యాధునికంగా, 100 ఏళ్లపాటు నడిచే భూ భారతి వెబ్‌సైట్‌ను రూపొందించాలని, భద్రత కోసం ఫైర్‌వాల్స్ ఏర్పాటు చేసి, నిర్వహణను విశ్వసనీయ సంస్థకు అప్పగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జూబ్లీ హిల్స్ సీఎం నివాసంలో జరిగిన భూ భారతి పోర్టల్ పై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భూ భారతి వెబ్‌సైట్ సరళంగా, పారదర్శకంగా ఉండాలని, భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా దాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి ,సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వనజీవి పద్మ శ్రీ రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన మంత్రి

రెడ్డిపల్లిలో నిర్వహించిన రామయ్య మృతి తీరని విషాదాన్ని మిగిల్చిన పేర్కొంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వనజీవి రామయ్య మృతి చాలా దురదృష్టకరం, బాధాకరంపద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య మనకుకనిపించనంతగా దూరం అయ్యారు.ప్రభుత్వ పక్షాన,నా పక్షాన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూన్న మనిషి జీవించినంత కాలం ఎం సాధించుకున్నారు అనేది ఆలోచన చేయాలి,రామయ్య చెట్లను పెంచే కార్యక్రమంలో ఆర్థికంగా ఒడిదుడుకులు ఉన్న కోటి మొక్కలు పైగా నాటారు,మొక్కలు ఎలా పెంచాలి అని మొక్కలతో వచ్చే లాభాలు ప్రజలకు వివరిస్తూ అనేక ప్రాంతాల్లో ఆయన మొక్కలు నాటారు. వనజీవి రామయ్యకు చిరకాల కోరికలు ఉన్నాయని కుటుంబ సభ్యులు చెప్పారు. వాటన్నింటినీ సాధ్యాసాధ్యాలు పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వాటిని నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు,

## నేడు ఎస్సీ వర్గీకరణ బిల్లు జీ ఓ విడుదల





సమాజంలో గుర్తించే అధ్యాపక సిబ్బందికి ,జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు శుభాకంక్షలు తెలిపారు ,ఏప్రిల్ నెల ప్రముఖుల జన్మదినం ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రాం,ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిబా పూలే ,ఏప్రిల్ 14 న డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మించారనీ గుర్తు చేశారు,ద5 వ తేదీ నుండి సామాజిక సాధికారత ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది,గత 4 రోజులుగా ఈ కార్యక్రమం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముగింపు కార్యక్రమానికి నన్ను పిలిచినందుకు ధన్యవాదాలను తెలియజేశారు, విద్యార్థి నాయకుడిగా 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న విద్యార్థి నాయకుడి నుండి సమాజ నిర్మాణ రాజకీయాల నుండి వచ్చా.. 1989 లో ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజి అధ్యక్షుడిగా అయ్యా. అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కని దానిని నిజం చేసుకోండి,ఈరోజు ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ సమావేశం అయింది ఎస్సీ వర్గీకరణ పూర్తికాగానే కొద్ది రోజుల్లో నోటిఫికేషన్ విడుదలయ్యే ప్రక్రియ ప్రారంభం అవుతుంది. రాజ్యాంగ రక్షణకు మనమంతా పీఠిక చదువుతూ ముందుకు పోవాలి.రాజ్యాంగం కనిపించే వస్తువు కాదు , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సామాజిక విప్లవం వచ్చిందని, గురుకులాల్లో మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాం.కుల గణన చేశాం. దేశానికి దిక్సూచిగా మారం.మహిళా సాధికారత కోసం మహిళలకు ఆర్టిసి లో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ,గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తు న్నాం .సన్న బియ్యం అందిస్తున్నాంఉద్యోగాలు ఇస్తున్నాం,స్వయం ఉపాధి పొందడానికి స్కిల్ యూనివర్సిటీ తీసుకొస్తున్నాం.స్కిల్ డెవలమెంట్ యూనివర్సిటీ ద్వారా స్కిల్స్ అందిస్తున్నాం. మహాత్ముల ఆచరణను ముందుకు తీసుకోవాలి గుజరాత్ లో అమూల్ డెయిరీ సందర్శించ కురియన్ క్షీర విప్లవం తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, మహాను భావులు ఇచ్చిన ఆలోచన సెమినార్లు ,వ్యాసరచన పోటీలు పాటల పోటీలు నాలుగు రోజులు కార్యక్రమాలు జరిగాయి.యువత ఆలోచనలకు అనుగుణంగా ఆచరణలో ముందుకు పోవాలి మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీ ఉపయోగించాలి,అందరూ శ్రమ పడండి.. శ్రమ పడి సాధిస్తేనే తృప్తి ఉంటుంది,మీ గ్రామానికి మండలానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురండి విద్యార్థి రాజకీయాల్లో అనేక కార్యక్రమాలు చేశాం.. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా అవకాశం వచ్చిందనీ మంత్రి ప్రభాకర్ అన్నారు ,తెలంగాణ ఉద్యమంలో పార్లమెం ట్ వేదికగా నా గళాన్ని వినిపించే అవకాశం వచ్చింది ఇప్పుడు మంత్రిగా విద్యార్థి సమస్యల పరిష్కారానికి , నిరుద్యోగ నిర్మూలనకు అండగా ఉంటా. సన్మానమార్గంలో ప్రయా ణం చేయాలి,అధ్యాపక వర్గానికి విజ్ఞప్తి విద్యార్థులకు మనస్ఫూర్తిగా వారికి మార్గదర్శనం చేయాలి, సామాజిక విప్లవకారుల సాక్షిగా మీరు ముందుకు పోవాలని మంత్రి ప్రభాకర్ కోరారు,

ఉస్మానియా యూనివర్సిటీలో మీడియాతోమంత్రి పొన్నం ప్రభాకర్:

సామాజిక మార్పుకు కారణమైన బాబు జగ్జీవన్ రామ్ ,జ్యోతిబా పూలే,అంబేద్కర్ జన్మించిన నెల అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,ఈ నెలలో వారు ఇచ్చిన సామాజిక స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్సీ వర్గీకరణ, తెలంగాణ వ్యాప్తంగా కుల సర్వే 42 శాతం బీసీ లకు రిజర్వేషన్లు పెంపు పై నిన్ననే గవర్నర్ ఆమోదం పొందడం శు భసూచకమని మంత్రి తెలిపారు,అదే రోజు సుప్రీంకోర్టు కూడా రాష్ట్రపతి, గవర్నర్ ఎలా వ్యవహరించాలని తీర్పు రావడం ఈ రెండు బిల్లులకు సంబంధించి శుభసూచకంగా భావిస్తున్నాం ఎస్సీ వర్గీకరణ పై ఈరోజు సబ్ కమిటీ సమావేశం జరిగింది . సోమ వారం నాడు ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేస్తున్నాం, రాష్ట్ర ముఖ్యమంత్రిచేతుల మీదుగా తెలంగాణ లో అమలు చేస్తున్నాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈనెల 5 నుండి 14 వ తేదీ వరకు సామాజిక సాధికారత ఉత్సవాలు జరుపు కుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,ఈ మహనీయులు ఇచ్చిన స్ఫూర్తి భవిష్యత్తు సమాజానికి తెలవాలి రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో రాజ్యాంగ పరిరక్షణకు ఎలా వ్యవహరించాలో భవిషత్ తరాలకు తెలవాలి సామాజిక బాధ్యత సమాజ స్ఫూర్తి తో ముందుకు పోవాలి,గాంధీ త్యాగం ,అంబేద్కర్ రాజ్యాంగం కాపుడుకునే బాధ్యత మన అందరి మీద ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,

## బాబాసాహెబ్ అంబేద్కర్ గారి యొక్క విగ్రహాన్ని శుద్ధి చేసుకునే కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్




నిర్వహించాలని చెప్పేసి పార్టీ ఆదేశం ఎందుకంటే ఈ రాజ్యాంగంలో అనేకమైన ప్రతి వర్గానికి ఇచ్చినటువంటి అంబేద్కర్ గారు అంబేద్కర్ గారిని ఏ విధంగా అవమానించినటువంటి వాళ్ళందరూ కూడా ఆదివారం రోజున అంబేద్కర్ గారి యొక్క చిత్రపటాలను ,రాజ్యాంగాన్ని పట్టుకొని పాదయాత్రలు చేస్తున్నారు. రాజ్యాంగ పరిషత్ ఏర్పడే చేసే సందర్భంలో కూడా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గారిని వ్యతిరేకించడం జరిగింది . కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ గారి పైన పోటీ పెట్టి నాడు ఉన్నటువంటి నెహ్రూ మొదలుకొని ఎవరైతే కాంగ్రెస్ లో ఉన్నారో అంబేద్కర్ గారికి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఓడించినటువంటి ఘనత ఓడించినటువంటి ఘనత ఈ దేశం ఈ దేశ ప్రజానీకం మరో మరిచిపోదు కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి నిర్వాకం. మీరు ఏమి చేయకున్నా ఈ దేశానికి ఏమీ అందించకుండా మీకు భారతరత్నలు ఇస్తారు ఇంత గొప్ప రాజ్యాంగానికి చెందిన అంబేద్కర్ గారిని మీరు మీకే తీసుకుంటారు . అంబేద్కర్ గారికి కు భారతరత్న బిజెపి ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు.. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆకుల ప్రవీణ్. సుభాష్ లాలమున్న జుగు రవి. వేద వ్యాస్ రాజేష్. సతీష్. ముకుందరావు తదితరులున్నారు

# భూభారతి చట్టం, పోర్టల్ 14న జాతికి అంకితం

2వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. భూభారతి చట్టం 2029 శాసనసభ ఎన్నికలకు మాకు రిఫరెండమని గతంలో శాసనసభలోనే ప్రకటించడం జరిగిందని, ఇప్పుడు కూడా మరో మారు స్పష్టం చేస్తున్నానని తెలిపారు. భూములపై రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి ఒక భరోసా, భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టం రూపొందించాం. గతంలో మాదిరిగా రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తులు కలిసి చట్టాన్ని రూపొందిస్తే మా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు మేధావులు నిపుణులతో చర్చించి చట్టాన్ని రూపొందించాం.గతంలో చెప్పినట్లుగానే భూ భారతి అమలులోకి వచ్చిన తర్వాత ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని తెలిపారు

ఒకే సారి పోర్టల్‌లో ప్రవేశించవద్దు

ఒకేసారి భూ యజమానులు తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు పోర్టల్‌ను సందర్శించవద్దని మంత్రి పొంగులేటి విజ్ఞప్తి చేశారు. దీనివలన మొత్తం పోర్టల్ ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. అంతేగాక కొంతమంది ఉద్దేశ పూర్వకంగా పోర్టల్‌ను స్టక్ చేయాలని భావిస్తే తగు చర్యలు తీసుకోవాలంటే ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారని మంత్రి తెలిపారు.

కేంద్రప్రభుత్వ ఎన్ ఐ సి ఆధ్వర్యంలో నిర్వహించే పోర్టల్ లో ఆధునిక అంశాలను జోడిస్తూ అత్యాధునిక వెర్షన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నాలు సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి సాగుతుంది. వచ్చేనెల మొదటివారంలో గ్రామ రెవెన్యూ పాలనా అధికారులను అమలులోకి తెస్తాం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాం.

గతంలో ధరణిని తీసుకువచ్చిన సమయంలో దాదాపు 4 నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా క్రమ క్రమంగా పోర్టల్‌ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం, పోర్టల్ అమలుకు సంబంధించి ఎంపిక చేసిన ప్రయోగాత్మక గ్రామాలలో స్వయంగా తాను పర్యటిస్తానని మంత్రి పొంగులేటి వెల్లడించారు. అదేవిధంగా సంబంధిత మంత్రులు కూడా పర్యటిస్తారని తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు నిర్వహించేందుకు నిర్ణయించాం. భూభారతిలో ఎమ్మార్వో స్థాయి నుంచి సిసిఎల్ వరకు సుమారు ఐదు స్థాయిలలో భూ సమస్యల పరిష్కారానికి వీలుగా అధికారాలు వికేంద్రీకరణ చేశాం. అంతేగాక ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల సంఖ్య ఆధారంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తాం. తర్వాత కాలంలో సమస్యలు తగ్గితే ట్రిబ్యునల్స్‌ను కుదిస్తాం. ధరణిలో గతంలో ఉండే 33 మాడ్యూల్స్‌ను ఆరు మాడ్యూల్స్‌కు తగ్గించామని దీనివలన అందరికీ ఈ పోర్టల్ సులభతరంగా ఉంటుందన్నారు.

# మోదీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ముందా?



సమావేశమై కేంద్ర పథకాల అమలు, గ్రామ సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలోని 84వ బూత్ లో స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పచ్చదనాన్ని కాపాడాలంటూ మొక్కలు నాటారు. అంతకుముందు కేంద్ర సంక్షేమ పథకాల లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుల గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక బీజేపీ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. ఏమన్నారంటే....

ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. 80 కోట్ల మంది పేదలకు ఉచిత బియ్యం ఇచ్చినం. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి బయటపడేసినం. 4 కోట్ల పేదలకు ఇండ్లను నిర్మించినం. మరో 3 కోట్ల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినం. 30 కోట్ల టాయిలెట్లు నిర్మించినం. 12 కోట్ల ఉజ్వల కనెక్షన్లు ఇచ్చినం. బాధాకరమైన విషయం ఏందంటే నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలకు 4 కోట్ల ఇండ్లను నిర్మించింది. మరో 3 కోట్ల ఇండ్లను నిర్మించేందుకు సిద్ధమైంది. కానీ తెలంగాణలో మాత్రం ఇక్కడి పాలకులు 11 ఏళ్లుగా పేదలకు ఇండ్లను ఇవ్వకుండా వాళ్లకు గూడు లేకుండా చేస్తున్నారు. గతంలో కేంద్రం ఇండ్లను మంజూరు చేసినా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టలే. ఇప్పుడున్న ప్రభుత్వం ఏడాదిన్నరగా పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యకుండా పేదలకు గూడు లేకుండా చేస్తోంది. కేసీఆర్ పాలనలో కేంద్రం 2.4 లక్షల ఇండ్లను మంజూరు చేస్తే ఒక్క ఇల్లు కట్టలే. అవి పూర్తి చేస్తే మరో 5 లక్షల ఇండ్లను మంజూరు చేయిస్తామని మొత్తుకున్నా పట్టించుకోలే. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాదిన్నరగా ఒక్క ఇల్లు కూడా కట్టకుండా పేదలకు అన్యాయం చేస్తోంది.

రేషన్ షాపుల ద్వారా పేదలకు కేంద్రం ఉచితంగా బియ్యం అందిస్తుంటే.... మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. నేను అడుగుతున్నా...మీరు పేదలకు ఇచ్చే బియ్యం విషయంలో కిలోకు రూ.10లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. కానీ మోదీ ప్రభుత్వం కిలోకు రూ.37లు ఖర్చు చేస్తోంది. ఇందులో ఎవరు గొప్ప? నరేంద్ర మోదీ ఇస్తున్న పైసలతో ఇంతకాలం మంచి బియ్యం ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సన్న బియ్యం ఇస్తూ... మొత్తం ఖర్చంతా మాదేనని కాంగ్రెస్ చెబుతుంటే ఏమనుకోవాలి? మీరు చెబుతున్నదే నిజమైతే రేషన్ బియ్యం కోసం కేంద్రం ఇస్తున్న పైసలు మాకు అక్కర్లేదు. మేమే కిలోకు రూ.50లు ఖర్చు పెట్టి పేదలకు సన్నబియ్యం అందిస్తామని కేంద్రానికి లేఖ రాసే దమ్ముందా? అయినా మేం అడుగుతున్నదేంది? రేషన్ షాపులవద్ద ప్రధాని ఫోటో పెట్టాలని కోరుతున్నాం. పేదలకు అందిస్తున్న బియ్యంలో కేంద్రం వాటా ఉందని చెప్పమంటున్నాం. అది కూడా తప్పేనా



ఆరోగ్యశ్రీ కార్డుతో తెలంగాణలోని ఆసుపత్రుల్లో మాత్రమే ఉచితంగా చికిత్స చేసుకోవచ్చు. కానీ ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ఆ చికిత్సలు కూడా చేయడానికి ప్రైవేట్ ఆసుపత్రులు ముందుకు రావడం లేదు... కానీ మోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కార్డులిచ్చింది. ఈ కార్డు చూపిస్తే దేశంలో ఏ ఆసుపత్రిలోనైనా రూ.5 లక్షల దాకా ఉచితంగా ట్రీట్ మెంట్ చేసుకోవచ్చు. కానీ ఈ పథకాన్ని పూర్తిగా అమలు చేయకుండా పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారు.

పాలనలో రేవంత్ రెడ్డి సర్కార్ కేసీఆర్ పాలనను మించిపోతోంది. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. 6 గ్యారంటీల ఊసే లేదు. మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మాట తప్పారు. రైతులకు, నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదు. ఇదేందని అడిగితే అప్పులైనయ్... ఎవరూ నమ్మడం లేదని బుకాయిస్తున్నడు. అప్పులైన సంగతి ఎన్నికలకు ముందు తెలియదా? తెలిసి కూడా హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతోంది. స్మశాన వాటికలు, రైతు భరోసా కేంద్రాలు, వీధి దీపాలు సహా చివరకు మొక్కలు నాటేందుకు అయ్యే పైసలన్నీ కూడా మోదీ ప్రభుత్వమే ఇస్తోంది. కాబట్టి దయచేసి మోదీని మరువొద్దు...

# హెచ్ సీ యు భూముల పై ప్రభుత్వం దాగుడు మూతలు

కన్ఫ్యూజ్ చేస్తున్నారని బీజేఎల్ పి నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపించారు , హెచ్ సి యు భూములు కావని, అవి ప్రభుత్వ భూములే అని, వాటిని తనఖా పెట్టింది ప్రభుత్వం కాదని, టీజీఐఐసీ అని ,ఐసీఐసీఐ నుంచి ప్రభుత్వం అప్పుతీసుకోలేదని, టీజీఐఐసీ బాండ్ల విక్రయం ద్వారా నిధులను సమకూర్చుకున్నదని మంత్రి శ్రీధర్ బాబు టెక్నికల్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, సమాజం నుంచి వస్తున్న ఆరోపణలు, విమర్శల నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారు. టెక్నికల్ సమాధానాల ద్వారా ప్రభుత్వ తప్పుడు విధానాలను సమర్ధించుకోవడమే కాకుండా సమాజంతో ఇలా దాగుడు మూతలు ఆడడం సమంజసం కాదు. ఇది ముమ్మాటికీ బాధ్యతారాహిత్యమే అని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు,

కంచె గచ్చిబౌలిలోని 2,374 ఎకరాల భూములను ప్రభుత్వం 1973లో HCUకు అడ్వాన్స్ పొజిషన్ పద్ధతిలో ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు, కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములు ప్రభుత్వానివే అని, ఆ భూములకు HCUకు సంబంధం లేదని ప్రభుత్వ పెద్దలు పదే పదే మాట్లాడుతున్నారు. ఆ భూము లను HCU పేరిట 1973లోనే రిజిస్ట్రేషను చేయకపోవడంతో అవి ప్రభుత్వ భూములుగానే కొనసాగుతున్నాయని తెలిపారు ప్రజాఅవసరాల కోసం భూములు అవసరమైనపుడల్లా HCU క్యాంపసులోని 2,374 ఎకరాల్లో కొంత భూమిని ప్రభుత్వం వేరే సంస్థలకు ఇచ్చింది. అలాగే IMG భారత్ అనే సంస్థకు 2004లో టిడిపి సర్కారు బదలాయించగా, ఆ తర్వాత వైఎస్ఆర్ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. గత ఏడాది సుప్రీం కోర్టు ఆ భూములు ప్రభుత్వానిదే అని తీర్పు ఇవ్వడంతో, వాటిని కాంగ్రెస్ సర్కారు టీజీఐఐసీ కి బదలాయించుకుని విక్రయించాలని చూడడంతో విద్యార్థులు తిరగబడ్డారు. కోర్టులు జోక్యం చేసుకోవడం, విద్యార్థి సంఘాలు వ్యతిరేకించడం, బిజెపి పోరాటంతో కాంగ్రెస్ సర్కారు పరువు దేశవ్యాప్తంగా మంటకలిసిందనీ బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శించారు,

ఆఫ్ బడ్జెటు రుణాల కోసమే HCU భూములను టీజీఐఐసీ కి బదలాయించిన కాంగ్రెస్ సర్కార్

FRBM పరిమితికి మించి రుణాలు తీసుకునే వెసులుబాటు లేక పోవడంతోనే, కాంగ్రెస్ సర్కార్ HCUకు చెందిన 400 ఎకరాల భూములను టీజీఐఐసీ కి బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 26న జీవో నెంబర్ 54ను జారీ చేసింది. అప్పటినుంచి టీజీఐఐసీ అప్పుల వేటలో పడింది. మొదట ఈ భూమిని తనఖా పెట్టి రుణం తీసుకోవాలని యోచించింది. అయితే బ్యాంకులు ప్రభుత్వం నుంచి గ్యారెంటీ ఇప్పించాలని కోరాయి. కానీ, ప్రభుత్వం గ్యారెంటీలు ఇస్తే.. మళ్లీ కేంద్రంతో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పేచీ ఎదురవుతుంది. ప్రభుత్వ బడ్జెట్ అప్పుల కింద ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోనే పరిగణిస్తామని కేంద్రం చెబితే మళ్లీ తలనొప్పిగా పరిణమిస్తుంది. అందుకే టీజీఐఐసీ 'సెక్యూరిటీ బాండ్ల' పద్ధతిని ఎంచుకుంది. దీనికి ఐసీఐసీఐ బ్యాంకు 'అకౌంటు బ్యాంకు'గా వ్యవహరించగా, బాండ్ ఇన్వెస్టర్ల హక్కులకు 'బీకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్' ట్రస్టీగా నిలిచింది. ఇలా బాండ్లను రిలీజ్ చేసిన టీజీఐఐసీ, ఐసీఐసీఐ బ్యాంకు, బీకాన్ ట్రస్టీషిప్ లిమిటెడ్ మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం మేరకు టీజీఐఐసీకి రూ.10 వేల కోట్ల రుణం గత డిసెంబరులోనే అందిందని ఏలేటి మహేశ్వరరెడ్డి అన్నారు,

భూములు తనఖా పెట్టి రూ.10వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు రూ.170 కోట్లు కమిషన్ .ఇది కమిషన్ల సర్కార్ ..సిఎం అంటే చీఫ్ మినిస్టరు కాదని కమిషన్ల మినిస్టర్ అని చెప్పుకోవాలా అని ప్రశ్నించారు ,పారదర్శకంగా టెండర్లు పిలిచి సెబీలో రిజిస్టర్ అయిన 'ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్, అడ్వయిజర్స్ ప్రైవేటు లిమిటెడ్' అనే సంస్థను మర్చంట్ బ్యాంకర్ గా నియమించుకున్నామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఈ సంస్థకు నిబంధనల ప్రకారం ప్రొఫెషనల్ రుసుం రూ.170 కోట్లుచెల్లిస్తే తప్పేంటని మంత్రి గారు అంటున్నారు. అప్పులు ఇప్పిస్తే కమిషన్లు ఇస్తామనే సరికొత్త ముడుపుల పద్ధతిని కాంగ్రెస్ సర్కారు ప్రారంభించింది. ఈ రూ.170కోట్లలో రూ.120 కోట్లు కమిషన్ల రూపంలో ప్రభుత్వ పెద్దలకు ముట్టాయనే ఆరోపణలున్నాయి. ఇది కమిషన్ల సర్కారు. సిఎం అంటే చీఫ్ మినిస్టరు కాదని కమిషన్ల మినిస్టరని కొత్త అర్ధాన్ని చెప్తున్నది కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు

బోఫోర్సు స్కాములో ముడుపుల ఆరోపణలు వచ్చింది రూ.64 కోట్ల అనే. కానీ ఇపుడు ముడుపులు రూ.120 కోట్లు.1989 లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించింది బోఫోర్స్ స్కామ్. అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ బోఫోర్సు మిస్సయిల్స్ కొనుగోలులో అవినీతి జరిగిందని స్వీడిష్ రేడియో ప్రకటించింది. రూ,64 కోట్లు ముడుపులు ముట్టాయనే ఆరోపణలు వచ్చాయి. మరిపుడు అంతకు రెట్టింపు అవినీతి ఈ రూ.10వేల కోట్ల లోను విషయంలో జరిగింది.బీఆర్ ఎస్ పార్టీ పాలనలో ఎలాంటి పని జరగకపోయిన రూ.10 కోట్లను కమిషన్లుగా ఇవ్వలేదా అని అంటున్న మంత్రి శ్రీధర్ బాబు ..మరి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన గత ప్రభుత్వంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఎందుకు రక్షిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కోకాపేటా, ఖానాపేటలో ప్రభుత్వ భూముల వేలంపై విచారణ చేయాలని 2021 సెప్టెంబరులో పిసిసి చీఫ్ గా రేవంత్ రెడ్డి సిబిఐ విచారణ జరిపించాలని సిబిఐ డెరెక్టరును కలిసి కోరారు కదా. ఇలా ప్రభుత్వ భూముల విక్రయాన్ని ప్రతిపక్షంలో ఉండగా వ్యతిరేకించిన కాంగ్రెస్ ఇపుడు అధికారంలోకి రాగానే అదే పనిచేయడం ద్వంద్వ నీతి కాదా అంటూ మండిపడ్డారు

టీజీఐఐసీ అప్పులను తీర్చడం, దాంతో పాటు కమిషన్ల కోసం HCU భూములను విక్రయించేందుకు తెగించిన కాంగ్రెస్ సర్కార్.రైతు భరోసా కోసం తెచ్చిన ఈ నిధులను కాంగ్రెస్ సర్కారు అందుకోసం సగమే వాడుకుంది. మిగిలిన సగం కాంట్రాక్టర్ల బిల్లులను చెల్లించడానికి వాడుకుంది. ఇపుడు మళ్లీ నిధుల అవసరం ఏర్పడడంతో HCU భూములను అమ్మాలని నిర్ణయించింది. అయితే ఈ భూములను తక్కువ ధరకే అమ్మాలని చూస్తోంది. సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీ కి బదలాయిస్తూ జారీ చేసిన జీవో 54లోనే ఎకరా ధరను రూ.75 కోట్లుగా నిర్ధారించినట్టు పొందుపరిచారు. బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్ (బీఎస్‌వో)-24 నిబంధనల మేరకు మార్కెట్ విలువ ఎకరా రూ.75 కోట్ల చొప్పున ఈ బదలాయింపు చేస్తున్నట్టు చెప్పారు. ఆ తర్వాత 2024 నవంబరులో ఈ భూముల ధర ఎకరా రూ.52 కోట్లు అని ఓ కన్సల్టెన్సీ నుంచి రిపోర్టు తీసుకున్నారు. ప్రభుత్వం అధికారిక ఉత్తర్వుల్లోనే ఎకరా భూమి ధరను రూ.75 కోట్లుగా నిర్ధారించిన తర్వాత 'పరీక్షరావు పన్సె-రావు అసోసియేట్స్' వాల్యుయేషన్ సంస్థ ఎకరా రూ.52 కోట్లుగా నివేదిక ఇవ్వడం వెనుకనే భారీ స్కాం దాగి ఉన్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐదు నెలల్లోనే ఎకరాకు 23 కోట్లు తగ్గిస్తూ కొత్త నివేదిక వెనక మతలబు భారీగా సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశమే అని ఏలేటి మహేశ్వరరెడ్డి చెప్పారు

18రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఎందుకని HCU భూముల విషయంలో మాట్లాడడం లేదు.అసెంబ్లీలో చెప్పిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎందుకని ఎమ్మెల్యేలను HCU భూముల పరిశీలనకు తీసుకెళ్లలేదు, నిజ నిర్ధారణ కమిటీ ఎందుకు వేయలేదు. HCUలో ఉన్నది గుంటనక్కలే అని అసెంబ్లీ సాక్షిగా మార్చి 26 తేదీన మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, ఆ నాటి నుంచి ఈ రోజు వరకు HCU భూములపై ఒక్క మాట మాట్లాడలేదు. ఇది దేశ వ్యాప్తంగాచర్చనీయాంశమవడంతో సీఎం రేవంత్ రెడ్డికి దీనిపై స్పందించాలంటే లాగు తడుస్తున్నట్టుగా ఉంది. మంత్రులను ముందుకు తోసి మాట్లాడిస్తున్నారు తప్ప తాను మాత్రం స్పందించడం లేదని ఆయన విమర్శించారు,

ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి పలు డిమాండ్ల నుచేశారు

ఆ 400 ఎకరాలను విక్రయించడం ద్వారా నిధులను సమ కూర్చుకోవాలనే ఆలోచనను కాంగ్రెస్ సర్కారు విరమించుకోవాలి. ఆ 400 ఎకరాలను తనఖా నుంచి విడిపించాలి.

టీజీఐఐసీ కి బదలాయించిన ఆ 400 ఎకరాలతో సహా మొత్తం HCU భూములను యూనివర్శిటీ పేరిట రిజిస్ట్రేషను చేయించాలి

అక్కడ ఉన్న చెట్లను, జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తూ ఆ 400 ఎకరాలకు తోడు మరో 400 ఎకరాలు కలిపి ఎకో పార్కును అభివృద్ధి చేయాలి. ఆ గ్రీన్ లంగ్ స్పేసును కాపాడాలి.

# హైదరాబాద్ కు చేరుకున్న మార్క్ శంకర్

- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కుమారుడే మార్క్ శంకర్
- సింగపూర్ లోని ఓ షాపింగ్ మాల్ లో జరిగిన సంఘటన లో తీవ్ర అనారోగ్యంకు గురైన మార్క్ శంకర్
- చికిత్స అనంతరం కోలుకొని హైదరాబాద్ కు చేరుకున్నా మార్క్ శంకర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 13:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తన కుమారుడు మార్క్ శంకర్‌తో కలిసి ఆదివారం నాడు హైదరాబాద్ చేరుకున్నారు. సింగపూర్‌లో ఓ షాపింగ్ మాల్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన మార్క్ శంకర్ చికిత్స అనంతరం కోలుకున్నాడు. అయితే కుమారుడు గాయపడిన విషయం తెలిసిన వెంటనే పవన్ తో పాటుగా ఆయన కుటుంబ సభ్యులు చిరంజీవి తదితరులు సింగపూర్ వెళ్లారు.అక్కడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం మార్క్ శంకర్ కోలుకోవడంతో అతడితో కలిసి భార్య అన్నాలెజినోవా, మార్క్ శంకర్‌తో కలిసి పవన్ కళ్యాణ్ శంషాబాద్ చేరుకున్నారు. కుమారుడిని ఎత్తుకుని పవన్ విమానాశ్రయం నుంచి బయలుదేరి బయటకు వచ్చిన అనంతరం తన భార్య,కుమారుడి తో కలిసి హైదరాబాద్ లోని నివాసం కు చేరుకున్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల అనుమతి మంజూరు..!



వెలుతురు, వరంగల్ బ్యూరో,ఏప్రిల్ 13:

బీఆర్ ఎస్ పార్టీ బహిరంగ సభకు పోలీస్ పర్మిషన్ పత్రాలను తీసుకున్న బీఆర్ ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్, ఒడితల సతీష్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు వాసుదేవ రెడ్డి తదితరులు. కాగా ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రజతోత్సవ సభకు పోలీసులు అనుమతులు ఇచ్చారు.వరంగల్ సీపీ ఆదేశాల మేరకు కాజీపేట రూరల్ ఏసీపీ బీఆర్ ఎస్ పార్టీ నాయకులకు ఉత్తర్వులు జారీ కాఫీ లను అందించారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ సభలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు నిరాకరించడంతో, కోర్టుల ద్వారా అనుమతులు పొందడం జరిగింది. ఆ అనుభవం దృష్ట్యా, రజతోత్సవ సభ అనుమతుల కోసం బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. అయితే హైకోర్టు తీర్పు కు ముందు గానే పోలీసులు అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో, హైకోర్టులో వేసిన కేసును బీఆర్ఎస్ పార్టీ ఉపసంహరించుకోనుంది.

# అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బీజేపీ నేతలు



వెలుతురు, ఎల్ బి నగర్ ,ఏప్రిల్13:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమం ను బీజేపీ నేతలు రాణి రుద్రమ,వనపల్లి శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి నిర్వహించారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నేపథ్యంలో ఎల్బీనగర్ అండర్ బ్రిడ్జి రోడ్ సమీపంలో ఉన్న డా'' బి.ఆర్ అంబేద్కర్ ,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నేతృత్వంలో ముఖ్య అతిథులుగా బిజెపి నాయకురాలు రాణీ రుద్రమదేవి , రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలతో కలిసి విగ్రహాలను నీటితో కడిగి శుద్ధి చేస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ శుద్ధి కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలను శుభ్రం చేసి సాయంత్రం దీపాలతోటి విగ్రహాలను అలంకరించి, దేశవ్యాప్తంగా వాడవాడల జయంతి ఉత్సాహాలు నిర్వహించాలని, ఆయన రచించిన రాజ్యాంగ ప్రీతికను చదివి భారతీయులుగా భారత రాజ్యాంగాన్ని పాటిస్తామని ప్రమాణం చేసే స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని రుద్రమదేవి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బండారి భాస్కర్, మునగాల హరీష్ రెడ్డి, గుండె కిరణ్ కుమార్, నరేష్ యాదవ్, యంజాల జగన్, భీమనపల్లి సిద్దు తదితరులు పాల్గొన్నారు.



**కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన కపిలవాయి దిలీప్‌కుమార్ జయంత్ చౌదరి సమక్షంలో ఆర్ఎల్డీలో చేరిక**

**ఆర్ఎల్డీ తెలంగాణ, మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా దిలీప్ కుమార్**

**రైతులు, యువత అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా**

**-కపిలవాయి దిలీప్‌కుమార్**

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:

# అంబేద్కర్ దేహాన్ని తరలించేందుకు పైసలడిగిన నీచ చరిత్ర కాంగ్రెస్ దే

- అంబేద్కర్ చరిత్రను తగ్గించేందుకు అనేక కుట్రలు చేసింది
- కుట్రలు చేసి అంబేద్కర్ ను రెండుసార్లు ఓడించింది
- భారతరత్న ఇవ్వకుండా అవమానించిన చరిత్ర డూప్లికేట్ గాంధీ కుటుంబానిదే
- అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ
- కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- కరీంనగర్ లో బీజేపీ కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి
- అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బండి సంజయ్



కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 13:


అణగారిన వర్గాల్లో వెలుగులు నింపడంతోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఫరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రచించిన భారత అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన చమైన చరిత్ర కాంగ్రెస్ దేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీలు చెల్లించాలంటూ అంబేద్కర్ సతీమణికి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజున కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చారు. అంబేద్కర్ చిత్రపటాలు, కాషాయ జెండాలతో కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. స్వయంగా బైక్ నడుపుతూ అంబేద్కర్ స్టేడియం, కోతిరాంపూర్, కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, గీతాభవన్, సర్క్యూట్ గెస్ట్ హౌజ్ మీదుగా కోర్టు చౌరస్తాకు చేరుకున్నారు. అనంతరం అక్కడ బీజేపీ నాయకులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచి నీళ్లతో శుద్ధి చేశారు. జై భీమ్... జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే....



దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడమే అంబేద్కర్ గొప్ప చరిత్రను భావితరాలకు తెలియజేయడమే. మనలోని అజానాన్ని పారదోలి వెలుగులు నింపుకునేలా చేయడమే. ఆయన ఆశయాలను కొనసాగించడమే. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్. అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మేధావి. భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచి. అణగారినవర్గాల ఆత్మగౌరవ పతాకం అంబేద్కర్. అతిపేద దళిత కుటుంబంలో పుట్టి తిండి కోసం అనేక తిప్పలు పడ్డ వ్యక్తి. ఎంత ఆకలి వేసినా ఒక్క పూటే భోజనం తింటూ చదువుకున్న మహనీయుడు.స్కూల్లో చదవనీయకుండా వెలివేసినా చదువును ఆపలేదు.. ఉన్నత చదువు కోసం 10 ఏళ్ల జీవితాన్నే బరోడా మహారాజు దగ్గర ఫణంగా పెట్టిన గొప్ప నాయకుడు. శ్యామాప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఆలోచనా విధానాన్ని బలపర్చిన వ్యక్తి అంబేద్కర్. దేశ విభజనను, జమ్మూకాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని వ్యతిరేకించారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు బీజేపీ తూ.చ తప్పకుండా క్రుషి చేస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే... భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేసింది. దళితుడైన రామ్ నాథ్ కోవింద్, ఆదివాసీ ముర్మకు రాష్ట్రపతి పదవితో గౌరవించింది. 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించింది. NCBC (జాతీయ బీసీ కమిషన్) కు రాజ్యాంగ బద్ధత కల్పించింది. ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తోంది.

బీజేపీ క్రుషితోనే అంబేద్కర్ కు భారతరత్న అవార్డుతో గౌరవమిచ్చింది. అంబేద్కర్ స్మారక స్టాంపు, బిల్లుల విడుదల. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహాల ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే. 2023లో నారీ శక్తి వందన్ బిల్లు (33% రిజర్వేషన్లు) ప్రవేశపెట్టడం... ఆర్టికల్ 370 రద్దు చేయడం బీజేపీ ఘనతే. కానీ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించింది. 1951లో హిందూకోడ్ బిల్లు, సామాజిక న్యాయ సాధికారత అంశాలపై అంబేద్కర్ అభిప్రాయాలను నెహ్రూ వ్యతిరేకిస్తే మనస్తాపానికి గురై న్యాయ శాఖ మంత్రి పదవికి అంబేద్కర్ రాజీనామా చేశారు. ఆ తరువాత 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి, 1954 ఉప ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థిని నిలబెట్టి అంబేద్కర్ ను ఓడించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ దే. అంతేగాకుండా అంబేద్కర్‌ను చరిత్రను తగ్గించే కుట్ర చేసింది. భారతరత్న ఇవ్వకుండా అవమానించింది. అంబేద్కర్‌ను ఓడించినోళ్లకు పద్మభూషణ్ ఇచ్చింది. ఆఖరికి అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలిస్తే...విమాన చార్జీలను చెల్లించాల్సిందిగా అంబేద్కర్ భార్యకు రశీదు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దే.



# ప్రజలను తప్పుదోవ పట్టించేలా మంత్రి వ్యాఖ్యలు

## మీడియా సమావేశంలో బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 13:**



నిన్నరాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడిన మాటలు ప్రజలను తప్పు దోవ పట్టించేలా ఉన్నాయని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి మండిపడ్డారు ,TGISC కి ఈ భూములు ఇచ్చిన మాట వాస్తవం కాదా? TGISC బాండ్స్ రూపంలో ICICI వద్ద అప్పు తెచ్చిందా లేదా? అని ఆయన ప్రశ్నించారు, ద్వైపాక్షిక ఒప్పందం చేసుకొని రుణం తీసుకున్న మాట వాస్తవం ప్రభుత్వం నుండి నేరుగా రుణాలు తీసుకుంటే FRBM పరిధిలోకి రాకుండా TGISC ద్వారా రుణాలు తెచ్చారనీ ఆయన వివరించారు లోన్ తీసుకరావడానికి 170 కోట్లు కమిషన్ ఇచ్చారా లేదా? నిన్న కాక మొన్న కూడా 2వేల బాండ్స్ ద్వారా లోన్స్ తెచ్చారని ఏలేటి ఆరోపించారు,హరీష్ రావు ..పన్నే రావు P&P ఎకరాకు 74 కోట్ల నుండి 53 కోట్లకు తగ్గించారు,గతంలో బోఫోర్స్ కుంభకోణం ద్వార మీ ప్రభుత్వం కూలిపోయిన సంగతి మీకు తెలువదా అని మహేశ్వర్ రెడ్డి అడిగారు, ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీకి ఆది మాయని మచ్చగా మారింది ఇప్పుడు 170 కోట్ల కమిషన్ ఎలా ఇచ్చారో మంత్రి శ్రీధర్ బాబు చెప్పాలనీ ఆయన డిమాండ్ చేశారు, గత ప్రభుత్వం ఏ పని చేయకుండా 10 వేల కోట్ల రూపాయలు ఇచ్చారంటున్న మంత్రి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అప్పు తీసుకోలేదు అని శ్రీధర్ బాబు పచ్చి అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు, వెంటనే మంత్రి శ్రీధర్ బాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు,గత 18 రోజులుగా సీఎం కూడా దీనిమీద స్పందించడం లేదు,అసెంబ్లీ లో HCU భూముల్లో గుంట నక్కలు ఉన్నాయన్నారు..వారు ఎవరో చెప్పడం లేదు,సీఎం ఎందుకు స్పందించడంలేదో చెప్పాలని డిమాండ్ చేశారు,బీఆర్ఎస్ వాళ్ళు కేవలం బట్ట గాల్చి మీద వేయడానికి బిజెపి ఎంపీ ఉన్నారని చెబుతున్నారని కానీ ఇంత వరకు ఎందుకు పేరు చెప్పలేదని ప్రశ్నించారు,బీఆర్ఎస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే పేరు చెప్పాలి,మద్రాస్ చీకటి ఒప్పందం లో భాగంగానే రెండు పార్టీలు బీజేపీని బద్నాం చేయాలని చూస్తున్నాయనీ బిజెపి చేసే పోరాటం చూసి రెండు పార్టీలు మా పై ఆరోపణ చేస్తున్నాయన్నారు,రాష్ట్రంలో HCU కాదు ఏ భూమి అమ్మడానికి వీలులేదు..భూముల అమ్మకం పై ప్రజల పక్షాన బీజేపీ కొట్లాడుతుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు,

# సుభద్ర నగర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తాం

## : కార్పొరేటర్ కళ్లెం



**వెలుతురు, హయత్ నగర్,ఏప్రిల్ 13:**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సుభద్ర నగర్ కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది వారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా సుభద్ర నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి పాల్గొన్ని కాలనీ సమస్యలు తెలుసుకున్నారు,ఈ సందర్భంగా కాలనీవాసులు తమకు ఉన్న ఇంటి పన్ను చెల్లింపు లపై ఉన్న సందేహాలను కార్పొరేటర్ కి వివరించడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు,ఈ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ జీవన్ రెడ్డి ప్రస్తుతం జిహెచ్ఎంసి పరిధిలో నిర్వహిస్తున్న GIS సర్వే ఆధారంగానే ఇంటి పన్ను అమలు కావడం జరుగుతుందని ఆయన కాలనీవాసులకు వివరించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు నాగయ్య , సుభద్ర కాలనీ అధ్యక్షులు లక్ష్మణ స్వామి , సంక్షేమ సంఘం సభ్యులు , సుబ్రహ్మణ్యం , సోమిశెట్టి నారాయణ , అప్పారావు , నాగేశ్వరరావు , ఫణి కుమార్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

## - కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**వెలుతురు, వనస్థలి పురం, ఏప్రిల్ 13:**

ఎల్ బి నగర్ నియోజక వర్గం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మైల్ స్టోన్ కాలనీవాసులు కాలనీలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని ,లో-వోల్టేజ్ విద్యుత్ సమస్యలు తలెత్తాయని కావున విద్యుత్ సమస్య పరిష్కారానికి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించాలని కోరడంతో స్థానిక బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీవాసులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేసినందుకు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్, పద్మావతి కాలనీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సునీల్, బాబు, పంచజాను, ఓం ప్రకాష్, అన్నపూర్ణ, వైష్ణవి, స్వప్న, సరిత మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేవైఎం కార్యదర్శి పవన్ రెడ్డి, డివిజన్ బీజేవైఎం సెక్రటరీ సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న బోసుపల్లి ప్రతాప్



**తూర్క యాంజల్ వెలుతురు ఏప్రిల్ 13:**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు తుర్కయంజాల్ కూడలిలోని డాక్టర్ బాబాసబ్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాల శుద్ధి కార్యక్రమం తుర్కయంజాల్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మున్సిపాలిటీ అంబేద్కర్ జయంతోత్సవాల కమిటీ కన్వీనర్ కందాల బలదేవ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున సాయంత్రం విగ్రహాల శుద్ధి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు భారతదేశ ప్రపంచ దేశాలతో పోటీపడి ముందుకెళ్లడం జరుగుతుందని. ఆయన ఆశయసాధన కోసం మన ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు అనుక్షణం పనిచేయడం జరుగుతుంది . కాబట్టి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్తపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొంద్రు పురుషోత్తం రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి తుర్కయంజాల్ మాజీ కౌన్సిలర్ కడారి శ్రీలత అనిల్ కుమార్ రాష్ట్ర నాయకులు శ్రవణ్ కుమార్ గౌడ్ బిజెపి నాయకులు నాగరాజ్ మరియన్న చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తాం

## - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**వెలుతురు, ఇబ్రహీం పట్నం,ఏప్రిల్ 13:**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం లోని మల్కిజ్ గూడా, నంది వనపర్తి, ధర్మన్న గూడా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులను చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు, ఆయా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభ, శంకుస్థాపనల కార్య క్రమాలను ఏమ్మెల్యే నిర్వహించారు,నియోజక వర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడం పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# బిల్లుల పైన రాజీ లేని పోరాటం

- ఫలితంగా బిందేశ్వరి మండల్ అవార్డ్స్
- అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ సూర్వి యదయ్య గౌడ్



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు ఏప్రిల్ 13:**

ఆదివారం రోజు హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో యాదవ రాజాధికారం సాధన సమితి ఆధ్వర్యంలో బిందేశ్వరి మండల్ అవార్డ్స్ గ్రహీత తెలంగాణ సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లందేవచెరువు మాజీ సర్పంచ్ సుర్వి యాదయ్ గౌడ్ కి అవార్డు ఎంపిక చేశారు. ఎంపిక కు కారణాలు పల్లెటూరు నుండి పట్టణం వచ్చి సర్పంచ్ల పెండింగ్ బిల్లుల ఇవ్వాలని ముఖ్యమంత్రిని, మంత్రులను, అధికారులల్లో, పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, అనేకమంది ఐ.ఏ.ఎస్ కలిసి వినతిపత్రం అందజేయడం. ప్రభుత్వ స్పందించడం లేదు అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ లను కలిసి పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని పలుమార్లు వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ అమరవీరుల స్థూపం గన్ పార్క్ కాడ 2000 మంది సర్పంచులతో నిరసన తెలుపడం జరిగింది. రెండుసార్లు చలో సెక్రటేరియట్ అని ఆందోళన కార్యక్రమాలకు దిగడం జరిగింది. మహాత్మ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పనిచేసినమని గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. అదేవిధంగా మహిమ గల తల్లి జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ముక్కులు చెల్లిస్తే ప్రజాప్రతినిధుల్లో మార్పు వస్తది ప్రభుత్వానికి అని దేవాలయం అంటూ ముఖ్యమంత్రి ఇంటిఇంటి నిరసన తెలుపాలని కార్యక్రమం చేస్తే అరెస్టులు చేయడం జరిగింది. పలుసార్లు అసెంబ్లీ సమావేశాల్లో మా బిల్లులపై తేల్చాలని చలో అసెంబ్లీ అని కార్యక్రమాలు నిర్వహిస్తూ పిలుపునిస్తే అరెస్టులు కావడం జరిగింది. పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీస్ ముందు మోకాళ్లపై నిరసన తెలపడం జరిగింది. పలుసార్లు ప్రజాభవన్లో ప్రజావాణి కార్యక్రమాలు హాజరై సర్పంచ్ల పెండింగ్ బిల్లు మీద వినతి పత్రాలు అందజేస్తే ఎలాంటి స్పందన లేదని రోడ్డుపైన పండుకొని నిరసన తెలుపడం జరిగింది. అప్పుడు కూడా స్పందించకపోతే సర్పంచులు బట్టలిప్పి అర్ధ నగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపితే అరెస్టు చేయడం జరిగింది. ఇలా సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నారు.కాబట్టి అవార్డు ఎంపిక చేసాం అని నిర్వాహకులు అన్నారు.

# బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

- కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు ఏప్రిల్ 13:**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఒబీసీ మోర్చా మండల నాయకులు నర్రి నర్సింహా కురుమ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హామీల పైన దరఖాస్తుల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నర్సింహా గౌడ్ గారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు ?2500/- రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ ?4000/- రూపాయలు ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేసాడు.ఈ యొక్క పథకాలను వెంటనే అమలు చేయాలని ఈరోజు మల్లారెడ్డిగూడెం గ్రామంలో ప్రజల తరపున దరఖాస్తులు స్వీకరిస్తున్నామని దానికి ప్రజల తరపునుండి అనూహ్య స్పందన ఉందని వారు అన్నారు. ఈరోజు మేము తీసుకున్న దరఖాస్తులను ప్రజల తరపున మండల తహసీల్దార్ కి, జిల్లా కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుంది. ఆ రోజు ప్రతి గ్రామం నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు. బీజేపీ చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చి, కాంగ్రెస్ పార్టీ మీద ప్రజాగ్రహం పెరుగుతుందని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు మేలు చేకూర్చే ఈ కార్యక్రమం తీసుకున్న బిజెపి కార్యక్రమాలను నిలిపివేయాలని కుట్రకు పాల్పడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో అమలు కాని ఇతర అనేక పథకాలు రైతుల సమస్యలు నిరుద్యోగుల సమస్యలు విద్యార్థుల సమస్యల పట్ల భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగరి రఘు, బూత్ అధ్యక్షులు భాతరాజు రాజు,చక్రి, క్రాంతి కుమార్, నర్రి లింగం, దొంతరాగోని స్వామి,గొరిగే మహేష్, నర్రి మల్లేష్, పందుల వెంకటేష్, పందుల మహేష్,ఎలిజాల శ్రీను,ఓర్సు విజయ్,గుండె మల్లేష్ గ్రామ ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గావ్ చలో, బస్తి చలో కార్యక్రమంలో బిజెపి నేతలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 13 :**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు మన గ్రామంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎస్సీ వాడలోని ఎల్లమ్మ, ముత్యాలమ్మ దేవాలయాన్ని శుభ్రపరిచి పూజ చేయడం జరిగింది.అల్లాపురం గ్రామంలో స్కూల్ హనుమాన్ దేవాలయం , చిన్నకొండూర్లో హనుమాన్ దేవాలయం, డి నాగారం రామాలయం మల్కాపురం గ్రామం, పిపల్పహాడ్ గ్రామంలో ప్రజలతో కేంద్రం అందిస్తున్నటువంటి పథకాల గురించి ,పీఎం కిసాన్, కరువు పని పోయే వారికి డబ్బులు సక్రమంగా పడుతున్నాయో లేదో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, మండల ఇన్చార్జి కంచర్ల గోవర్ధన్ రెడ్డి, దూడల బిక్షం గౌడ్, చినుకాని మల్లేష్ యాదవ్, గ్రామ ఇంచార్జీ లు కట్ట కృష్ణ, నూనె మాధవి సహదేవ్, రిక్కల సుధాకర్ రెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్ దిండు భాస్కర్ గౌడ్ కాయితీ ముత్యాలు, సామ పెద్దిరెడ్డి , చిలువేరు రాముశంకర్ అల్మాస్పేట గౌతం, కొండూరు వికాస్, గాదె రాజు జొన్నగంటి సురేందర్, బండారు శివ, ఫకీరు ప్రభాకర్ రెడ్డి, చింతలఎల్లేష్, ఐలయ్య తూర్పునూరు శ్రీశైలం భూతం శ్రీకాంత్, సామ ప్రభాకర్ రెడ్డి , పులిగిల్ల శ్రీనివాస్ చారి, బత్తుల కిష్టయ్య, సాయి శంకరయ్య, పందుల వెంకటేశం గౌడ్, భరత్ కుమార్ గౌడ్, కొయిగురా రాజేష్, కొండ సాయి గౌడ్, జూపల్లి శివ, పెండెం సంతోష్, బుసిరెడ్డి మధుసుధన్ రెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్, గాయత్రి ముత్యాలు గౌడ్ , చింతపల్లి వినయ్ రెడ్డి, ఉమ్మడి ఈశ్వర్, ఓదార్ ప్రసాద్, భువనగిరి గిరీష్, భూత్ అధ్యక్షులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# తంగడపల్లి 5 వ వార్డులో గావ్ చలో బస్తి చలో కార్యక్రమం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 13 :**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామం 5 వ వార్డులో స్వచ్ఛభారత్ ను బిజెపి నాయకులు " గావ్ చలో బస్తీ చలో " కార్యక్రమన్ని 49 వ బూత్ అధ్యక్షులు బొల్లమోని శ్రీశైలం, 53 వ బూతు అధ్యక్షులు సూర్నెల రాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. తంగడపల్లి మాజీ వార్డు మెంబర్, బిజెపి చౌటుప్పల్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గట్టు మొగలయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ప్రభుత్వ పథకాలు, అర్హత గల ప్రజలందరికీ అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడం, కమ్యూనిటీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ స్థలాలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించాలని పార్టీ పెద్దల ఆదేశాలనుసారం కాలనీలో చెత్తను తీసివేయడం పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ చీకురి వెంకటేశం గౌడ్, తొకల సాయికుమార్, బొల్లమోని నరసింహ, సురేష్, సంపత్, బోల మోని యాదమ్మ, గంగమ్మ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనారు .

# పదవి అలంకారం కాదు బాధ్యత

## - ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

- చౌటుప్పల్ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారం
- నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రసేనారెడ్డి ఎన్నిక

**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 13:**





పదవి అనేది అలంకారం కాదు ఒక బాధ్యత. ఆ బాధ్యతను గుర్తించి ప్రజలకు మంచి చేయాలనీ మునుగోడు శాసన సభ్యుడు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు,ఆదివారం నాడు ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ పరిధిని పెంచి రైతులకు మరింత మేలు చేసేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి , నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లతో పాటు పాలక మండలి సభ్యులు పాల్గొన్ని ప్రమాణ స్వీకారం చేశారు, ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు తీసుకొని ఏమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో పని చేయాలని పాలక మండలి నిర్ణయం తీసుకుందని ఛైర్మన్ వెంకటయ్య చెప్పారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# గొర్రెల కాపరుల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాం

## - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**యాదగిరిగుట్ట, వెలుతురు న్యూస్ , ( ఏప్రిల్ 13 )**

గొర్రెల కాపర్ల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని, వారి సంక్షేమానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా కృషి చేస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లాస్థాయి సదస్సును నాలుగేళ్ల పండుగ పేరిట పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు మేకల పెంపకంపై గొర్రెల కాపర్లు అవగాహన పెంచుకోవాలని అన్నారు. అనేక సంవత్సరాలుగా వారు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి వృత్తిలో కొనసాగుతున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందని అన్నారు. గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందుకు అనుగుణంగా వారికి వీలైనన్ని రుణాలు అందిస్తూ ఆర్థికంగా కూడా వారికి చేయూతని అందిస్తున్నామని అన్నారు. మున్ముందు గొర్రెల కాపరులకు గొల్ల కురుమలకు ఎటువంటి సహకారం కావాలన్నా తమ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను సంఘం నాయకులు ఘనంగా సత్కరించి జ్ఞాపక అందజేశారు. అనంతరం యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవులు మాట్లాడుతూ గొర్రెల కాపరుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన విధంగా సహకరించాలని అన్నారు . గొల్ల కురుమల జనాభా ప్రాతిపదికన ప్రభుత్వంలో తగినన్ని పదవులు కేటాయించాలని కోరారు. మంత్రివర్గ విస్తరణలో కూడా గొల్ల కురుమలకు తగిన విధంగా ప్రాధాన్యత కల్పించాలని వారు అన్నారు . ప్రభుత్వం గొల్ల కురుమలను ఆదుకునేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గొల్ల కురుమలకు 50 శాతం రిజర్వేషన్ అమలు పరచాలని వారు అన్నారు . రాష్ట్రంలో గొర్రెలు మేకల రెగ్యులేటరీ మార్కెట్ ను వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకులు కర్రె వెంకటయ్య, ముక్కెర్ల సతీష్ యాదవ్, ఆకుల శ్రీనివాస్ యాదవ్, పసుల బాలయ్య యాదవ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకుముందు గొర్రెల కాపర్లు పెద్ద ఎత్తున సభాస్థలి వరకు ప్రదర్శనగా వచ్చి సభా స్థలిలో జెండా ను ఆవిష్కరించారు. అనంతరం సభా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# యాదవులకు రాజకీయ అవగాహన తరగతులు

## - పాల్గొన్న బాత్క నరేష్ యాదవ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 13**

భువనగిరి పట్టణంలో యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ మరియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవులకు రాజకీయ అవగాహన తరగతుల కార్యక్రమం నిర్వహించారు. రాబోయే కాలంలో యాదవులకు రావలసిన విద్యా పరమైన హక్కులు, రాజకీయ పరమైన హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బాత్క నరేష్ యాదవ్, రామన్నపేట మండల అధ్యక్షులు, గోగు వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి చల్ల ఆనంద్ యాదవ్, రేపాక లింగస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిరాం ఎంక్లేవ్ కాలనీ ముఖద్వార నిర్మాణానికి భూమిపూజ చేసిన కాట సుధా



**అమీన్‌పూర్ వెలుతురు ఏప్రిల్ 13:**

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయిరాం ఎంక్లేవ్ కాలనీలో ముఖద్వార (ఎంట్రన్స్ కమాన్) నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై, భూమిపూజ నిర్వహించారు.

# రోడ్డుపై దానం ఆరబోస్తే చర్యలు

## - కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్

**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 13:**

రోడ్డుపై దాన్యం ఆరబోయే వద్దని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆదివారం రైతులకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని పోతన శెట్టిపల్లి వద్ద మెదక్, హైదరాబాద్ జాతీయ రహదారిపై రైతులు ధాన్యం పారబోయడంతో ఎస్ఐ వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. రోడ్డుపై దాన్యం ఆరబోస్తే వాహనదారులు ప్రమాదాలకు గురవుతారని, అమాయకుల జీవితాలు ఆగమవుతాయని రైతులకు అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా రోడ్డుపై దాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బిల్లు ... ట్యాంక్ బాండ్ పై జహీరాబాద్ ముస్లిం సంఘాల భారీ ర్యాలీ



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:**

కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) బిల్లును రాజ్యాంగంపై దాడిగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన ముస్లిం సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్ లోని ట్యాంక్ బాండ్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, మతానికి వ్యతిరేకమని, వక్ఫ్ బిల్లును రద్దు చేయాలనీ నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఏఎంసీ చైర్మన్ అక్బర్ హుస్సేన్, మాజీ కో ఆప్షన్ మెంబెర్, మాడిగి గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి అర్షద్ జమా పటేల్, అసెంబ్లీ అధ్యక్షుడు ముహమ్మద్ జమీలుద్దీన్, కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ బర్కత్ అలీ, మాజీ కౌన్సిలర్ అథర్ ఘౌరి, ఇమామ్ పటేల్, ముహమ్మద్ అమీన్, ముహమ్మద్ జావేద్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ

- గొప్పోడు తినే సన్న బియ్యం,పేదోడు కూడా తినాలన్నదే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం..
- సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో కాంగ్రెస్ నాయకుల భోజనం...
- దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర నిర్ణయం గర్వకారణం...
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా..సిద్దం ఉజ్వల్ రెడ్డి గారు





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని గడి వీధిలో తెల్లరేషన్ కార్డు సన్న బియ్యం లబ్ధిదారురాలు మంగలి.అనంతరామ్, వడ్ల జగన్ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా డా??ఉజ్వల్ రెడ్డి గారు మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకం ద్వారా పేదల కళ్ళల్లో ఆనందం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యంతో దళారులు, రైస్ మిల్లర్లు లాభం పొందారని గుర్తు చేశారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు సన్నబియ్యం పంపిణీ అనేది గొప్ప వరమని గొప్పోడు తినే సన్న బియ్యం పేదోడు కూడా తినాలన్నదే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని అన్నారు. దేశ చరిత్రలోనే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయం పలు రాష్ట్రాలకు దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పేదింటి పెద్దకొడుకుగా నిలిచి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,అరుణ్, అశ్విన్ పాటిల్, నర్సింహా యాదవ్, గడివిధి యువ నాయకులు పాండు, పవన్, విక్రమ్, ప్రదీప్, జగదీష్, వెంకటరెడ్డి, మాణిక్, చందు, భాను, రవి, సందీప్, గంటన్న, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

## - జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు పిలుపునిచ్చారు. శనివారం మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లిలో మండల స్థాయి సన్నాహక సమావేశం మండల కేంద్రంలోని కన్వెన్షన్ హల్లో నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కోనింటి మాణిక్ రావు మాట్లాడుతూ ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గురించి దిశానిర్దేశం చేయనున్నారని అన్నారు. సభకు తరలి వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలతో భాగస్వామ్యం చేసి వేలాదిగా సభకు తరలి వెళ్ళి విజయవంతం చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,తట్టు నారాయణ, వెంకటేశం, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, మాజీ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు నారాయణ, జనరల్ సెక్రటరీ గోపాల్, మాజీ సర్పంచ్ లు ఈశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, రామ్ శెట్టి, సితారం రెడ్డి, సంజు, మాజీ ఎంపీటీసీ లు భరత్ రెడ్డి , షకీల్, చందు జాదవ్,కిషన్,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు అని ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయుడు



**వెలుతురు న్యూస్ చౌటుప్పల్ ఏప్రిల్ 13 :**

పట్టణ పరిధిలో స్థానికంగా ఆదివారం జరిగే వారసంతలో మత్తు బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనివిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కొరకు తన వంతు కృషి చేస్తున్న మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్, జాతరలు, ఉత్సవాలు, వారంతపు సంతలలో రద్దీగా ఉన్న ప్రాంతాల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలతో చేతులు మైకుని పట్టుకొని విచిత్ర వేషాధారణతో వినూత్నంగా ఆదివారం సెలవు దినాలలో ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

# కక్కినేని గ్రామానికి చెందిన బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ తల్లి మృతి

**కుటుంబ సభ్యులను పరామర్శించిన నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 13:**

కక్కిరేణి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ తల్లి మృతి నోముల రావనరసమ్మ చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నలగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య ,రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి గౌడ్,రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు దావనూరు వెంకటేశం,మండల కార్యదర్శి బెజ్జంకి శివకుమార్, మరియు సింగారం శ్రీనివాస్, చిల్ల నరేష్, కన్నెబోయిన నరేష్, చిల్ల మల్లేష్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపురంలో ఎం ఎస్ గార్మెంట్స్ ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



**యాదగిరిగుట్ట, వెలుతురు న్యూస్, ( ఏప్రిల్ 13 )**

యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో ఎం ఎస్ గార్మెంట్స్ ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంగ సత్యనారాయణ ఎమ్మెస్ గార్మెంట్స్ పేరున కంపెనీని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కంపెనీ ఏర్పాటుతో అనేకమంది నిరుద్యోగులకు, మహిళలకు ఉపాధి ఏర్పడుతుందని అన్నారు. ఈ విధంగా ప్రతి ఒక్కరు మంగ సత్యనారాయణ ను స్ఫూర్తిగా తీసుకొని పలువురికి ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. నిరుద్యోగులకు మహిళలకు ఉపాధి కల్పించేందుకు మంగ సత్యనారాయణ చేస్తున్న కృషిని అభినందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎం ఎస్ గార్మెంట్స్ యజమానులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగ సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్, ఎం ఎస్ గార్మెంట్స్ డైరెక్టర్ మంగ అరుణ్ కుమార్ లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వారు ప్రభుత్వ విప్ ను పూలమాలలు శాలువాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంఎస్ గార్మెంట్ లో మిషన్లపై పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులను పలకరించి మాట్లాడారు. కంపెనీలో ఉన్న కుట్టు మిషన్లను ఇతర మిషన్లను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.

# శ్రీ హిందూ జూనియర్ కళాశాల బైపిసి 2009-2011 విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 13**

మండల కేంద్రంలో ని శ్రీ హిందూ జూనియర్ ( బైపిసి ) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.శ్రీ హిందూ జూనియర్ కళాశాలలో బైపిసి 2009 నుండి 2011 సంవత్సరం లో కలసి చదివిన బైపీసి చదివిన విద్యార్థులు అంత కలసి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండేట్ పనకంటి భాస్కర్ రావు సార్,వెంకటేష్ సార్, దేవేందర్ రావు సార్, సయ్యద్ సార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టమాటా పంట సాగుపై రైతులకు అవగాహనా...





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం రంజోల్ గ్రామంలో శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు తమ గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమం లో భాగంగా టమాటా పంటలో తెల్ల దోమ, పచ్చ దోమ ఉధృతిని అంచనా, నివారణపై రైతులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నివారణ చర్యలలో భాగంగా తక్కువ ఖర్చు తో రైతులే నీలి రంగు, పసుపు రంగు జిగురు అట్టలకు ఆముదం నూనె కానీ ఏదైనా జిగురు పదార్థం పూసి పొలం లో 6 నుంచి 8 జిగురు అట్టలు అమర్చుకోవడం ద్వారా పంటకు నష్టం కలిగించే దోమలను నివారించడమే కాక వాటి వల్ల వృష్టి చెందే కొన్ని రకాల వైరస్ తెగుళ్ల నుండి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. ఇవి బయట ఒక్కోటి 30 నుంచి 40 రూపాయలకు లభిస్తుండగా స్వంతగా రైతులే కేవలం 10 నుంచి15 రూపాయలతో ఇవి తయారు చేసుకో వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు మానస వర్ష పావని దుర్గ సంస్కృతి రైతులు జగన్నాథ్ రెడ్డి లక్ష్మ రెడ్డి పాల్గొన్నారు..

## రాష్ట్ర మంత్రని కలిసిన జహీరాబాద్ కాంగ్రెస్ నాయకులు



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 13:**
జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు శనివారం రాష్ట్ర సివిల్ సప్లై, ఇరిగిటేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డు లబ్ధిదారురాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు. వారిని కలిసిన వారిలో ఎండీ జమీలోద్దీన్, అర్షద్ జమా పటేల్, ఎండీ అక్బర్ హుస్సేన్, ఎండీ బర్కత్ అలీ, అత్తర్ ఘోరీ, ఎండీ జావీద్, ఎండీ అమీన్, ఇమామ్ పటేల్ తదితరులు యున్నారు.

## ఘనంగా బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ 43 వర్ధంతి

- మండల్ కమిషన్ సిఫారసులన్నింటిని వెంటనే అమలు చేయాలి.
- జాజుల లింగంగౌడ్



**మిర్యాలగూడ వెలుతురు ఏప్రిల్ 13:**
బీసీలను పట్టిపీడిస్తున్న పేదరికం వెనుకబాటు తనం నుంచి వారిని బయటపడేసే ప్రయత్నంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ చేసిన కృషి మరువలేనిదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు బీసీ రిజర్వేషన్ల పితామహుడు 43వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బిపి మండల్ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు అధ్యక్షత వహించారు, ఇది 1980లో తన నివేదికను సమర్పించింది. ఈ కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు మరియు విద్యా సంస్థలలో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ల అమలుకు దారితీశాయి. మండల్ సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం, ముఖ్యంగా ఓబీసీ ల కోసం గట్టిగా వాదించారని జాజుల తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జ్వాలా, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ ఎస్పీ నాయుడు, దోనేటి శేఖర్ నక్క నాగరాజు వంశీ సైదులు శ్రీనివాస్,

## నూతన వధూవరులకు వోలం సత్యనారాయణ, తేరాల శ్రీను తో కలిసి గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ శుభాకాంక్షలు



**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 13:**
కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం టౌన్ కి చెందిన పాదర్తి వరలక్ష్మి – వెంకటేశ్వర్లు గుప్తా (రాఘవేంద్ర జిరాక్స్) కూతురు నాగషాలిని –సాయిరాం గార్ల వివాహ మహోత్సవానికి గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వోలం సత్యనారాయణ, తేరాల శ్రీను గార్ల కలిసి హాజరై నూతన ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో నాగరాజు, వోలం సందీప్, పింగళి సంతోష్, చాగంటి శ్రీను, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు

# త్వరలో సర్వాయి పాపన్న మిషన్ 2050 మీ ముందుకు



సర్వాయి పాపన్న ఆలోచన విదానంతో తెలంగాణలో బహుజన వర్గాల సమగ్ర అభివృద్ధికి దారి చూపే దిక్సూచిగా సర్వాయి పాపన్న మిషన్ 2050. సర్వాయి పాపన్న ఆలోచనలు బుద్ధుడి తర్వాత అంత గొప్పవి బహుజన హితకార సిద్ధాంతం. పాపన్నది. సామాజిక న్యాయ సూత్రం ఆయన కార్యచరణ సిద్దంతం అమలు మిషన్ 300 సంవత్సరాల క్రీతం ఆగిపోయింది. దాన్నీ తిరిగి మనం బుద్ధిజీవులుగా ఈ కాలంలో మన బాధ్యత కాబట్టి మల్లీ సర్వాయి పాపన్న మిషన్ 2050 ముందుకు తీసుకొని పోదాం దీని ద్వారా సామాజిక న్యాయ సూత్రాలతో సమాజంలో అసామానతలు లేని, దోపిడి పీడన లేని సామాజిక విద్య ఉద్యోగ ఆర్థిక సాంస్కృతిక రాజకీయా రంగాల్లో ఎవరెంతో వారికంత నినాధంతో సామాజిక తెలంగాణ కోసం సర్వాయి పాపన్న మిషన్ 2050 పనిచేస్తుంది.

ఈ మిషన్ ముఖ్య ఉద్దేశాలు

1) సర్వాయి పాపన్న మిషన్ 2050 సంవత్సర కాలం నాటికి బహుజన వర్గాల సమగ్ర అబివృద్ధి కి విప్లవాత్మకమైన అనేక అంశాలపై గ్రౌండ్ లెవెల్ వరకు దిగి పని చేస్తుంది.
2) ముఖ్యంగా తెలంగాణ లో అత్యంత వెనుకబడిన యంబిసిల సంచార జాతుల ఆదివాసిలు యస్సీ ఉపాకులాలు మైనారిటలలోని నిరుపేదలు అగ్ర కుల పేదల సమస్యలపైన వారి ఆర్థిక అబివృద్ధి సామాజిక రాజకీయ సాంస్కృతిక మొదలుకొని అనేక అంశాల కోసం విశేషంగా పనిచేస్తుంది.
3) బహుజన వర్గాల్లో ముఖ్యంగా బిసిల్లో సామాజిక చైతన్య తరగతులు నిర్వహించడం వారి మద్య సఖ్యత కోసం కృషి చేస్తుంది.
4) నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో వివిధ సామాజిక వర్గాల్లో పెరుగుతున్న అసామానతలు రూపు మాపి ఒక గొలుసు కట్టు హారంగా బహుజన వర్గాలను కూర్పు చేయడం అంతరించిన ఒకనాటి గ్రామీణ మానవీయ మానవ విలువులు పెంపోందించడం ప్రేమ ధయ ప్రకృతిని ప్రేమించడం సర్వమానవ సమానత్వం కోసం కృషిచేయడం జరుగుతుంది.
5) సాంస్కృతిక విప్లవం కోసం కృషి తెలంగాణ లో అనేక రకాల సంస్కృతిక వృత్తులు కళలు వర్ధిల్లినవి వాటికి జీవం పోయడం, రికార్డ్ చేయడం ఉమ్మడి సాంస్కృతిక ఐక్యత సాదించడం జరుగుతుంది.
6) ఈ దేశంలో ఉన్న కులం మతం యొక్క లోతైన అవశేషాలపైన అధ్యయనం చేయడం మంచిని స్వీకరించి వైకల్య మూలలను పారదోలి అంతిమంగా సామాజిక విప్లవానికి నాంది పలకడం.
7) వృత్తి కులాలను వృత్తి విద్య కోర్సులుగా అబివృద్ధి చేసే విధంగా కృషి చేయడం, వృత్తులను ఆధునిక వైపు మల్లించే కృషి చేయడం జరుగతుంది.
8) బహుజనులను రాజకీయ శక్తులుగా తీర్చి దిద్దడానికి రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు
9) ఓటు చైతన్యం ఓటు విలువ తెలియ చెప్పడం
10) గ్రామీణ ప్రాంతాల్లో వ్యాయామశాలలు గ్రంథాలయల ఏర్పాటు
11) తెలంగాణ దేశి వీరుల చరిత్ర వెలుగులోకి తేవడం వారి చరిత్ర ను పుస్తక ముద్రణ చేయడం వారి విగ్రాహల ఏర్పాటు చేయడం జరగుతుంది.
12) సమాజ సేవలో సుశిక్షితులైన యువతను గుర్తించి సర్వాయి పాపన్న మిషన్ 2050 కార్యక్రమాలను విస్తృతపరచడం జరుగుతుంది.



మీ
**అంబాల నారాయణ గౌడ్**
సర్వాయి పాపన్న మిషన్ 2050 మరియు గౌడ ఐక్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు 9949652024




# అందరివాడు.. అంబేద్కర్..

- నేడు భారతరత్న భీమ్ రావు రాంజీ జయంతి

**ఇనుగుర్తి/నెల్లికుదురు,వెలుతురు ఏప్రిల్ 13:**
ప్రతిభ,కులం అనేవి మతాలకు తలవంచదు. పట్టుదల తపన కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని అక్షరాలా సత్యమని నిరూపించిన మేధావి మహానుభావుడు డా. భీమ్ రావు అంబేద్కర్. కుల వివక్షత జడలు విప్పి స్వైర విహారం చేస్తున్న రోజుల్లో వాటిని ఎదుర్కోవడానికి నడుం బిగించిన ధీశాలి. నిమ్న కులంలో పుట్టిన అంబేద్కర్ ఒక ఒంటరి సైన్యం. ఉద్దండలను ఢీకొంటూ అపూర్వయుద్ధం చేశాడు. అసమాన తలపై సమరంలో అచంచలదుర్గం.ఎవరెన్ని అవరోధాలు సృష్టించినా ఆజన్మాంతం లక్ష్యం వీడలేదు. అంటరానితనాన్ని తుద ముట్టించడంలో శిఖర సమానం. పరంపరాగతంగా సాగుతున్న దురాగతాల్ని దునుమాడటంలో వీసమెత్తు వెనకాడ లేదు అంబేద్కర్. అసమాన విద్యావంతుడు. భారత రాజ్యాంగ నిర్మాత. దళిత చైతన్య మూర్తి. రాజనీతి కోవిదుడు. న్యాయ శాస్త్ర దిట్ట. పరిపాలన దక్షుడు. గ్రంథ రచనా దురంధరుడు. అంబేద్కర్ బహుముఖీనత గురించి ఎన్ని చెప్పినా తక్కువే... అయినా ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన కోట్లాది భారతీయుల ఆశాజ్యోతి. ఈ దేశ భవితకు ఆయన ఆలోచనలు, అభిప్రాయాలు నేటికీ మూలాధారాలే.అందుకే ఆయన కొందరివాడు కాదు. అందరివాడు.

### అంబేద్కర్ 1891లో పుట్టిన చివరి సంతానం.

అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషిచేసిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పూర్తి పేరు భీమ్ రావు రాంజీ అంబేద్కర్. తర్వాతి కాలంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గా కూడా పిలవబడుతున్న ప్రముఖ భారతీయన్యాయవాది, ఆర్థికవేత్త,రాజకీయవేత్త,సంఘసంస్కర్త, స్వాతంత్ర్య భారత మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అంబేద్కర్. ఈయన 1891 ఏప్రిల్ 14న మధ్య ప్రదేశ్ లోని మౌ గ్రామంలో రాంజీ మాలోజీ సాక్వాల్,బీమా బాయి దంపతులకు చివరి సంతానంగా జన్మించాడు.

### భీమ్ రావు బాధలు భారత్ కు వరం:

అంబేద్కర్ బాల్యంలో అనుభవించిన బాధలు చివరికి యావత్ భారతదేశానికి వరంగామారాయి. తన చిన్నతనంలో సామాజిక వ్యవస్థ పట్ల నిరుత్సాహానికి గురై అంటరాని వానిగా పిలవబడే వారికి న్యాయం చేయాలని దృఢ సంకల్పంతో భీమ్ సక్పాల్( అతని చిన్ననాటి పేరు) ఉన్నత విద్యను అభ్యసించడానికి బొంబాయి కి వెళ్ళాడు. అక్కడ అతను మలియార్( నిమ్న కులం)అని దుకాణదారుడు కి చెప్పాడు. వెంటనే ఆ దుకాణదారుడు ఆయనను తరిమికొట్టాడు.ఆ విషయంపై ఆలోచించి, పట్టుదలతో ఎదుర్కొని భారతీయ సామాజిక దృక్పథంతో నక్షత్రంలా మెరిసిపోయే ఎత్తుకు ఎదిగిపోయి ప్రపంచానికే మార్గదర్శకుడయ్యాడు. భారతరత్న అయ్యాడు.

### నిరాశ నిస్పృహలపై అంబేద్కర్ మాటలు మచ్చుకు:

కుల వ్యవస్థ శ్రమ విభజ నే కాదు. అది శ్రామికుల విభజన కూడా. కుల వ్యవస్థ మనుషులను జాతిరీత్య విభజించలేదు. అది ఒకే జాతిలోని ప్రజలను సాంఘికంగా విభజించింది.కులం పునాదుల మీద మీరు దేనిని నిర్మించలేరు. ఒక జాతిని నిర్మించలేరు. ఒక నీతిని నిర్మించలేరు. ప్రపంచంలో పైకి రాలేమన్న దురభిప్రాయం మీలో కొందరిలో ఉంది. నిస్సహాయత యుగం అంతమైందని గుర్తుంచుకోండి. మరో నూతన శకం ప్రారంభమైంది. మీ జీవితం మీరు పుట్టకముందే నిర్ణయమై పోయిందన్న మూఢనమ్మకాన్ని వదిలేయండి. మీ సుఖదుఃఖాలు పేదరికం దేవుడు నిర్ణయించినవి కానే కావు. వాటి నుంచి విముక్తి లేదని నిరాశ పడొద్దు.

## నూతన వధూవరులకు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం



**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 13:**
కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం కి చెందిన లక్కాకుల వినోద–సత్యనారాయణ దంపతుల కుమారుడు వంశీకృష్ణ వివాహం భావనతో జరగగా వివాహ మహోత్సవానికి గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొంతం కోటేష్, చిన్న మల్లయ్య లక్కాకుల సత్యనారాయణ, ఉట్కూరు అశోక్ గౌడ్, చీకటి సురేష్,కీర్తి సురేందర్, పింగళి సంతోష్, చాగంటి శ్రీను, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు...

## చిన్ననాగారంలో జై బాపు, జై సంవిధాన్..



**ఇనుగుర్తి వెలుతురు ఏప్రిల్ 13:**
ఏఐసీసీ, టీపీసిసీ పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్ననాగారంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామంలో పాదయాత్ర చేశారు.సంవిధాన్ కో బచావో..బీజేపీ కో హటావో అంటూ నినాదాలిచ్చారు.అనంతరం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మండల వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము,చిన్నాల కట్టయ్య,బైరు అశోక్ గౌడ్,కూరెల్లి సతీష్,ఒర్రె కవిత,కాలేరు శివాజీ,బాబు రావు,బానోత్ సూర్య, మహంకాల సలీం రాము,మామిడి జనార్ధన్, బనోత్ వీరన్న,బనోత్ వీరు,శంకర్,శ్రీనివాస్ రెడ్డి,దేవులపల్లి వెంకన్న,రావుల మల్లేశం,మల్లిశెట్టి శ్యామ్, బైరు శ్రీనివాస్,కొయ్యడి యాకాంతం, ఇస్లావత్ చందు,కదిరే జగన్,చెడుపాక వెంకన్న,దాసరి ప్రకాష్,డప్పు వెంకన్న,నాగెల్లి సుధీర్,కొట్టం చరణ్, బైరు రాజేష్,తదితరులు పాల్గొన్నారు.